NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
మన కోసం మన వార్త
APTEL/2009/31957 తెలుగు దినపత్రిక

3 లో..

ఉద్యోగులకు తలొగ్గిన సెబీ

3 లో..

యూనియన్ బ్యాంక్ ఆకర్షణీయ ఎఫ్‌డి ప్లాన్

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, బుధవారం 18-09-2024 సంపుటి : 15 సంచిక : 85, పేజీలు 12 వెల : 4/-

ప్రజల హక్కుల సాధన కోసం

ఎన్నిసార్లైనా ఢిల్లీ వెళతా : రేవంత్

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

"నేను ఫామ్‌హౌస్ ముఖ్యమంత్రిని కాదు.. పనిచేసే ముఖ్యమంత్రిని. రాష్ట్ర హక్కుల సాధన కోసం ఎన్ని సార్లు అయినా ఢిల్లీకి వెళ్తా" అని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం గన్ పార్క్ వద్ద అమరవీరులకు సీఎం రేవంత్ నివాళులర్పించారు.అనంతరం పబ్లిక్ గార్డెన్స్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సెప్టెంబరు 17న ప్రజాపాలన దినోత్సవం జరపాలని నిర్ణయించామని, విలీనం, విమోచనం అంటూ స్వప్రయోజనాల కోసం ప్రవర్తించడం సరికాదని అన్నారు. సాయుధ పోరాటానికి దొడ్డి కొమరయ్య బీజం వేశారు. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు పోరాడారన్నారు. ఈ సందర్భంగా నిజాంపై దాశరథి వ్యాఖ్యలను సీఎం రేవంత్‌రెడ్డి చదివి వినిపించారు. ప్రజాపాలన దినోత్సవంగా సెప్టెంబర్ 17 సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకోవడం సముచితం. నాడు తెలంగాణ ప్రజల విజయం.. అందుకే ప్రజాపాలన దినోత్సవం జరుపుతున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు.దీనిపై రాజకీయాలు చేయడం సరికాదు. ఇది నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష. ఇది మా పార్టీనో.. వ్యక్తిగతం కాదు.. తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల పిడికిలి అని పేర్కొన్నారు. గడిచిన పదేళ్లు నియంత పాలన సాగింది. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నియంత పాలనను గద్దెదించామని సీఎం అన్నారు. యువత ఆకాంక్షలు, అమరుల ఆశయాలు ఉండాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణ అంటే నా కుటుంబం గత పాలకులు భావించారు. నిజాంను మట్టి కరిపించిన భూమి తెలంగాణ. టీఎస్ నుంచి టీజీ కేవలం అక్షర మార్పు కాదు.. ప్రజల ఆకాంక్ష అని స్పష్టం చేశారు.

ఎన్నిసార్లు అయినా ఢిల్లీ వెళతా..

నేను ఫామ్ హౌస్ సీఎంను కాదు.. పనిచేసే ముఖ్యమంత్రిని. రాష్ట్ర హక్కుల సాధన కోసం ఎన్నిసార్లు అయినా ఢిల్లీ వెళ్తా. మూసీ సుందరీకరణ.. తెలంగాణ రూపు రేఖలు మార్చుతుందని రేవంత్ అన్నారు. పదేళ్లుగా రాష్ట్రానికి పట్టిన మత్తును వదిలిస్తున్నాం. డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నాం. యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్శిటీ దేశానికే ఆదర్శంగా నిలుస్తాయి. పర్యావరణ పరిరక్షణ కోసం హైడ్రాను తెచ్చాం. హైడ్రా విపత్కర కార్యం. హైడ్రా వెనుక ఎలాంటి రాజకీయాలు, స్వార్థం లేదు. హైడ్రాను కొందరు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. హైడ్రా ఎన్ని అడ్డంకులు వచ్చినా ఆగదు. నేను మాట ఇస్తున్నా.. ప్రజలు సహకరించాలని సీఎం అన్నారు.

గంగమ్మ ఒడికి చేరుకున్న ఖైరతాబాద్ మహా గణపతి

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

హైదరాబాద్లో ఖైరతాబాద్ మహా గణపతి సహా వినాయక విగ్రహాల నిమజ్జనం భక్తజనుల సందడి మధ్య ఘనంగా కొనసాగింది. శ్రీ సప్తముఖ మహా శక్తి గణపతిగా, పది రోజుల పాటు భక్తుల నీరాజనాల ందుకున్న ఖైరతాబాద్ గణనాథుడు గంగఒడికి చేరుకున్నాడు.70 అడుగుల ఎత్తులో భారీ కాయుడై, ప్రపంచ రికార్డు సృష్టించిన బొజ్జ గణపయ్యకు సోమవారం రాత్రి 10 గంటలకు చివరిసారిగా కలశ పూజ నిర్వహించిన తర్వాత, పార్వతీ తనయుడిని టస్కర్‌పైకి చేర్చారు. స్వామివారికి ఇరువైపులా ఉన్న దేవతామూర్తుల విగ్రహాలను ట్రాలీలపైకి చేర్చారు. అన్ని కార్యక్రమాలు పూర్తైన తర్వాత, ఖైరతాబాద్ నుంచి శోభాయాత్ర ప్రారంభించారు. భక్తుల కొంగుబంగారమై పది రోజుల పాటు, నీరాజనాలందుకున్న మహాకాయుడి నిమజ్జనానికి భారీగా భక్తజనం తరలివచ్చారు. ఈ మహాక్రతువు సందర్భంగాబందోబస్తులో 700 మంది పోలీసులు పాల్గొనగా, 56 సీసీ టీవీ కెమెరాలతో పహారా నిర్వహించారు.

ప్రతి గ్రామానికీ ఇంటర్ నెట్

ఇప్పటికే 8000 గ్రామాలకు సౌకర్యం
మరో 3000 గ్రామాలకు కల్పిస్తాం
ఐటి, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు

2 లో

నియంతృత్వ పాలనకు విముక్తి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్ :నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణ ప్రజల పోరాట ఫలితమే నిజాం నియంతృత్వ పాలనకు విముక్తి లభించిందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ పతాకం ఎగురవేశారు. తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణకు విమోచన లభించిన రోజు నియంతృత్వ నిజాం నుంచి తెలంగాణకు విమోచన లభించిన రోజు అని కిషన్‌రెడ్డి అన్నారు. వేలాదిమంది తెలంగాణ ప్రజలు విరోచితంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. బలిదానాలు, అనేక త్యాగాల అనంతరం తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.నిజాం రాజకార్ల మెడలు వంచి తెలంగాణ సాధించడంలో పటేల్ పాత్ర సాహోసపెతమైందన్నారు.



హైవే పనుల్లో.. కదలిక! స్పీడప్?

- 58,817 కోట్లతో 105 రోడ్లు మంజూరు
- ఎన్‌హెచ్ఏఐ పరిధిలో 48 ప్రాజెక్టులు
- మెర్క్‌కు 57 ప్రాజెక్టుల అప్పగింత
- పలు చోట్ల భూసేకరణ వివాదాలు
- అభ్యంతరం వ్యక్తం చేస్తున్న అటవీశాఖ
- 6,695 కోట్ల 30 ప్రాజెక్టులకు బ్రేకులు
- సమస్యల పరిష్కారానికి చంద్రబాబు సమాలోచనలు
- నలుగురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు
- త్వర త్వరగా కదులుతున్న ఫైళ్లు

2 లో

ఎలక్షన్ కమిషనర్‌గా రాణి కుముదిని

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా (ఎస్ఈసీ) రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాణి కుముదిని నియమితులయ్యారు. ఇప్పటివరకు ఆ పదవిలో పార్థసారథి కొనసాగారు. ఆయన పదవీకాలం ఇటీవల ముగియడంతో రాణి కుముదిని ప్రభుత్వం నియమించింది. 1988 బ్యాచ్‌కు చెందిన కుమిదిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించారు.

ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా

ఢిలీ నీలగిరి వార్త ప్రతినిధి

ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేశారు. ఈ మేరకు ఇవాళ సాయంత్రం లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిసి తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. ఆప్ శాసనసభా పక్ష నేతగా మంత్రి అతిశీని ఎన్నుకున్నట్లు ఎల్జీకి కేజ్రీ తెలిపారు.

దేశ సేవలో హరియాణ రైతులు, సైనికులు, అథ్లెట్లు : అమిత్ షా

హరియాణ అసెంబ్లీ ఎన్నికలకు ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారం ముమ్మరం చేశాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మంగళవారం లోహారులో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్యానంతరం హరియాణ నుంచే త్రివిధ దళాల్లోకి అత్య ధిక సంఖ్యలో సైనికులు వచ్చారని అన్నారు.

వార్త 2లో

తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగిన రోజు: డిప్యూటీ సీఎం భట్టి

ఖమ్మం : నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణ ప్రజలకు 1948 వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీన నిజాం నిరకుంశ పాలన నుంచి విముక్తి లభించిందని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా ఉత్సవాలు నిర్వహిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఖమ్మం పరేడ్ గ్రౌండ్ లో ప్రజాపాలన ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వ అప్పును తెలివిగా బీఆర్ఎస్ ఖాతాలో వేశారు..

2 లో

ప్రతి గ్రామానికీ ఇంటర్ నెట్

ఇప్పటికే 8000 గ్రామాలకు సౌకర్యం

మరో 3000 గ్రామాలకు కల్పిస్తాం

ఐటి, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు

కరీంనగర్ : నీలగిరి వార్త ప్రతినిధి

పత్రి గ్రామానికీ ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పిస్తామని ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో మీడియా తో మాట్లాడారు. టెలిఫోన్ ప్రతి ఇంట ఉండాలని తీసుకొచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు. అలాగే దేశ సమగ్రతలలో కీలకంగా వ్యవహరించిన నాయకుడు నెహ్రూ అని, దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించిన వీరవనిత ఇందిరా గాంధీ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కీలకంగా వ్యవహరించిన నాయకురాలు సోనియా గాంధీ భర్త భారతరత్న అవార్డు పొందిన వ్యక్తి రాజీవ్ గాంధీ విగ్రహం పెడితే కొంతమంది జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు.

మరో మూడు వేల గ్రామాలకు నెట్ సౌకర్యం

ఫైబర్ నెట్వర్క్ 8000 గ్రామాలకు నెట్వర్క్ అందించామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మరో 3000 గ్రామాలకు నెట్ వర్క్ చేయాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో మూడు గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని నెట్వర్క్ సదుపాయం కల్పించే ఏర్పాట్లు జరుగుతున్నాయ న్నారు. సంగారెడ్డి జిల్లాలో సంగుపేట, నారాయణపేట జిల్లా మద్దూరు గ్రామం, పెద్దపల్లి జిల్లా అడవి శ్రీరాంపూర్ గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, సూడా చైర్మన్ రెడ్డి పాల్గొన్నారు.

దేశ సేవలో హరియాణ రైతులు, సైనికులు, అథ్లెట్లు : అమిత్ షా

హరియాణ నీలగిరి వార్త ప్రతినిధి

హరియాణ అసెంబ్లీ ఎన్నికలకు ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారం ముమ్మరం చేశాయి. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మంగళవారం లోహరులో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి ప్రసంగిం చారు. స్వాతంత్ర్యానంతరం హరియాణ నుంచే త్రివిధ దళాల్లోకి అత్య ధిక సంఖ్యలో సైనికులు వచ్చారని అన్నారు. మనం ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకునే పరిస్థితుల్లో ఉండగా హరియాణ రైతులు దేశాన్ని ఆదుకున్నారని తెలిపారు.హరియాణ రైతులు చెమటోడ్చి మనకు మిగులు ఆహార ధాన్యాలను అందించారని అన్నారు. ఇక ఒలింపిక్స్, పారాఒలింపిక్స్‌లో అత్యధిక మెడల్స్‌ను దేశానికి హరియాణ అథ్లెట్లు అందించారని వివరించారు. ఇక హరియాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భంగపాటు తప్పదని కేంద్ర మంత్రి, హరియాణ మాజీ సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ అన్నారు. కాంగ్రెస్‌తో పొత్తుకు ఏ పార్టీ ముందుకు రావడం లేదని చెప్పారు. రిజర్వేషన్లు, సిక్కులపై కాంగ్రెస్ నేతలు అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. హరియాణ సీఎం నయబ్ సింగ్ సైనీ నేతృత్వంలో రాష్ట్రంలో బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని అన్నారు. హరియాణలోని ఝజర్‌లో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రిజర్వేషన్ల తొలగింపుపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికాలో చేసిన వ్యాఖ్యలు గర్హనీయమని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ఆలోచనలు బట్టబయలయ్యాయని అన్నారు. విదేశీ గడ్డపై రాహుల్ గాంధీ దేశాన్ని అవమానించేలా వ్యాఖ్యలు చేయడం ఆయనకు అలవాటుగా మారిందని మండిపడ్డారు.

కాంగ్రెస్ ప్రభుత్వ అప్పును తెలివిగా బీఆర్ఎస్ ఖాతాలో వేశారు..

సర్కారుపై హరీశ్‌రావు విమర్శలు

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అప్పును తెలివిగా బీఆర్ఎస్ ప్రభుత్వ ఖాతాలో వేశారని రేవంత్‌రెడ్డి సర్కారుపై మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. మెదక్‌లో ఆయన మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందం టూ సీఎం రేవంత్, కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన ఖండించారు. ఈ సందర్భంగా తెలంగాణ అప్పులు– వాస్తవాలను మరోసారి ప్రభుత్వం తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. డిసెంబర్ 23న విడుదల చేసిన శ్వేతపత్రంలో నాలుగు రకాల అప్పులు చూపించారని.. రెండు రకాల అప్పులు ప్రభుత్వం చెల్లించాల్సిన అవసరం లేదని, శ్వేత పత్రలో క్లియర్‌గా మెన్షన్ చేశారన్నారు. మీరు ఇచ్చిన శ్వేతపత్రంలోనే గవర్నమెంట్ హామీలేనివి, గవర్నమెంట్ కట్టనివి రూ.59,414 కోట్లు అని చెప్పారని గుర్తు చేశారు. గవర్నమెంట్ హామీ ఉండి, గవర్నమెంట్ కట్టాల్సిన అవసరం లేనివి రూ.95,462కోట్లు అని చెప్పారని.. అంటే ప్రభుత్వం కట్టాల్సిన అవసరం లేని అప్పులు 1,54,876కోట్లు అని గుర్తు చేశారు.సీఎం చెప్పిన రూ.6,71,757 కోట్ల అప్పుల నుంచి గవర్నమెంట్ కట్టాల్సిన అవసరం లేని రూ.1,54,876 కోట్లను తీసేస్తే మిగిలిన అప్పు రూ.5,16,881 కోట్లు మాత్రమేనన్నారు. ప్రభుత్వం శ్వేతపత్రంలో రాష్ట్రం ఏర్పడే నాటికి రూ.72,658 కోట్ల అప్పు తెలంగాణకు గత ప్రభుత్వాల నుంచి సంక్రమించింది అని చెప్పారని.. రూ.5,16,881 కోట్ల ప్రభుత్వం కట్టాల్సిన అప్పు నుంచి వారసత్వంగా వచ్చిన రూ.72,658 కోట్ల అప్పును తీసివేస్తే రూ.4,44,223 కోట్ల అప్పు ఉంటుందన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు ఎస్పీవీ (స్పెషల్ పర్పస్ వెహికిల్స్)ల ద్వారా గత ప్రభుత్వాలు చేసిన అప్పు రూ.11,609కోట్లు అని తెలిపారు. ఈ మొత్తాన్ని కూడా రూ.4,44,223 కోట్ల నుంచి తీసివేస్తే.. రూ.4,32,614 కోట్లు మిగులుతుందన్నారు. శ్వేతపత్రంలో ఎఫ్ఆర్‌బీఎం అప్పులు మార్చి 31, 2024 వరకు ఉన్న బడ్జెట్ ఎస్టిమేట్స్‌ను తీసుకున్నారని.. శ్వేతపత్రం డిసెంబర్‌లోనే విడుదల చేశారనేది మనందరికీ తెలిసిందేనన్నారు.ఈ శ్వేతపత్రంలో తెలివిగా కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న రూ.6,115 కోట్ల అప్పును బీఆర్ఎస్ ప్రభుత్వంలో జమ చేశారని.. కాంగ్రెస్ తీసుకున్న రూ.6,115 కోట్లను.. రూ.4,32,614 నుంచి తీసివేస్తే రూ.4,26,499 కోట్ల అప్పు మిగులుతుందన్నారు. అంటే తొమ్మిదిన్నరేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ.4,26,499 కోట్లు మాత్రమేనన్నారు. కానీ, పదే పదే రూ.6, 71,757 కోట్లు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ రూ.4.26 లక్షల కోట్లలో ఉదయం స్కీం రూ.9వేల కోట్లు, 2019–20 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లను కేంద్ర ప్రభుత్వం చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పు రూపంగా రూ.2,459కోట్ల అప్పు తీసుకో వాల్సి వచ్చిందన్నారు. దీంతో పాటు కొవిడ్ సందర్భంలో గ్రాంట్ల రూపంలో రాష్ట్రాలను ఆదు కోకుండా, అప్పులు తీసుకునే స్థితికి కేంద్రం నెట్టిందని.. అందువల్ల రూ.17,558 కోట్ల అప్పు చేయాల్సిన అనివార్య పరిస్థితి తెలంగాణకు వచ్చిందని తెలిపారు. అదే విధంగా కోవిడ్ కారణంగా 2021–22 సంవత్సరంలో జీఎస్డీపీలో ఒకశాతం అధికంగా అప్పు చేయాల్సి వచ్చి ందని చెప్పారు. ఆ మొత్తం రూ.10,784 కోట్లు అని.. తెలంగాణ రాష్ట్రం అనివార్యంగా రూ.41,159 కోట్ల అప్పు తీసుకోవాల్సిన పరిస్థితికి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు, కొవిడ్‌తో నెట్టబడిందన్నారు. ఇది ఏ ప్రభుత్వమున్నా అనివార్యంగా చేయాల్సిన అప్పు అని హరీశ్‌రావు వివరించారు.

వందేభారత్ ప్రారంభంలో అపశృతి

జనం తోపులాటలో కిందపడ్డ ఎమ్మెల్యే

లక్నో,

ఉత్తరప్రదేశ్‌లోని ఇటావాకు చెందిన బీజేపీ ఎమ్మెల్యేపెను ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభోత్సవ సమయంలో.. ఎమ్మెల్యే సరితా భదోరియా .. పచ్చజెండా ఊపబోయి.. రైల్వే ఫాట్‌ఫామ్ నుంచి పట్టాలపై పడిపోయారు. ఆగ్రా కంటోన్మెంట్ నుంచి బనారస్ వెళ్లే వందేభారత్ రైలుకు ఇటావా జంక్షన్‌లో పచ్చజెండా ఊపేందుకు ఎమ్మెల్యే వెళ్లారు.

హైవే పనుల్లో.. కదలిక! స్పీడప్?

58,817 కోట్లతో 105 రోడ్లు మంజూరు

ఎన్‌హెచ్ఏఐ పరిధిలో 48 ప్రాజెక్టులు

మెర్త్‌కు 57 ప్రాజెక్టుల అప్పగింత

పలు చోట్ల భూసేకరణ వివాదాలు

అభ్యంతరం వ్యక్తం చేస్తున్న అటవీశాఖ

?6,695 కోట్ల 30 ప్రాజెక్టులకు బ్రేకులు

సమస్యల పరిష్కారానికి చంద్రబాబు సమాలోచనలు

నలుగురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు

త్వర త్వరగా కదులుతున్న ఫైళ్లు

సెంట్రల్ డెస్క్: నీలగిరి వార్త ప్రతినిధి

ఏపీలో కొత్త జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టులు మంజూరు చేసినా.. వాటిని సకాలంలో పూర్తి చేయించటానికి గత పాలకులు అసలు పట్టించుకోలేదు. చిన్న సమస్యల పరిష్కారాన్ని పక్కన పడేశారు. ఇంకేముంది హైవే పనులు బెడ్ ఎక్కి నిద్దరోతున్నాయి. ముఖ్యంగా భూసేకరణలో జాప్యం, అటవీ భూముల అంశాలను గాలికి వదిలేశారు. దీంతో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ కాగితాల్లోకి నిధులు ఇచ్చాయి. కానీ, పనులు మాత్రం కాలేదు. ఈ స్థితిలో మళ్లీ అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు జాతీయ రహదారుల పనులపై నజర్ పెట్టారు. త్వరితగతిన పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ అధికారులతో చర్చించా రు. కాంట్రాక్టర్లకు పనులు అప్పగించేందుక ఒప్పించారు.

ఫండ్స్ ఉన్నా.. పనులు సాగలేదు

జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ పరిధిలోని 57 ప్రాజెక్టుల్లో 30 రోడ్డు పనులు మూలన పడ్డాయి. అతంత జాప్యం నెలకొంది. ?6,695 కోట్ల ఖర్చుతో 761 కిలోమీటర్ల రోడ్డు పనుల్లో 15 ప్రాజెక్టులకు భూసేకరణ జరగలేదు. అంతే .. కాంట్రాక్టర్లకు పనులు అప్పగించలేదు. ముదిరెడ్డిపల్లె నుంచి నెల్లూరు సరిహద్దు వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారిలో 7.5 కిలోమీటర్ల మేర కడప జిల్లాలో భూ సమస్య ఉంది. కత్తిపూడి %–% ఒంగోలు ఎన్‌హెచ్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రాజోలు వద్ద అర కిలో మీటర్ బైపాస్, పాసర్లపూడి వద్ద 2.5 కిలో మీటర్ల మేర బైపాస్ పనులు మూడేళ్లుగా నిలిచిపోయాయి. అక్కడి భూములకు ప్రభుత్వం ఇచ్చే పరిహారం సరిపోదని రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే.. గత ప్రభుత్వం రైతులతో చర్చించలేదు. పనులను అలాగే వదిలేసింది.

ఫోర్ లైన్స్? రోడ్డుకు భూ సేకరణ చిక్కులు..

పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట నుంచి నకిరేకల్ సెక్షన్‌లో 38 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి భూసేకరణలో చిక్కులున్నాయి. జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖకు చెందిన తొమ్మిది ప్రాజెక్టులు అటవీ భూముల సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ఆ శాఖతో చర్చించే యత్నమూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేయలేదు. భద్రాచలం –కుంట జాతీయ రహదారిలో 2 కిలోమీటర్ల విషయంలో ఏపీ, తెలంగాణ అటవీ శాఖ మధ్య వివాదం నడుస్తోంది. వైఎస్సార్ జిల్లాలో కమలాపురం సమీపంలో పాపాఘ్ని నదిపై వంతెన నిర్మాణం 74 శాతం జరిగాక, అటవీ అధికారులు అభ్యంతరాలు చెప్పారు. ఆ నిర్మాణం ఆగిపోయింది. పల్నాడు, ప్రకాశం జిల్లాలో జాతీయ రహదారి పనులకూ అటవీ శాఖ క్లియరెన్స్ రాలేదు.

ఏపీ అధికారుల్లో కదలిక..

నేషనల్ హైవే ప్రాజెక్టుల్లోని సమస్యలను ఇటీవల మోర్త్ ఉన్నతాధికారులు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన సీఎం నలుగురు ఉన్నతాధికారులతో ఓ కమిటీ ఏర్పాటునకు ఆదేశించారు. భూసేకరణ సమస్యలకు సీసీఎల్ఏ, అటవీ భూముల అంశాలపై అదనపు పీసీసీఎఫ్‌తో పాటు, ఆర్అండ్‌బీ ముఖ్య కార్యదర్శి, సీఎంఓ కార్యదర్శితో కమిటీ వేశారు. వేగంగా ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు. ప్రతినెలా నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ స్థితిలో ఏపీ అధికారుల్లో కదలిక ప్రారంభమైంది. రోడ్డు పనుల్లో వేగం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఢిల్లీ తదుపరి సిఎంగా అతిశి

ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన ఆప్

న్యూఢిల్లీ, నీలగిరి వార్త ప్రతినిధి

దిల్లీ ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయడంతో..ఆయన స్థానంలో అతిషీని తదుపరి సిఎంగా ఆప్ నేతలు ఎన్నుకున్నారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానని అరవింద్ కేజీవ్రాల్ ప్రకటించిన నేపథ్యంలో తర్వాత సిఎంగా ఎవరు బాధ్యతలు తీసుకుంటారనే ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర మంత్రి అతిషిని ఢిల్లీ కొత్త సిఎంగా కేజీవ్రాల్ ప్రకటించారు. సిఎంగా ఆతిషి బాధ్యతలు చేపడతారని ఆయన వెల్లడించారు. సిఎంగా ఎవరిని నియమించాలని పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులతో కేజీవ్రాల్ చర్చించారు. అనంతరం శాసనసభా పక్ష సమావేశంలో మంత్రి అతిషి పేరును ప్రతిపాదించారు కేజీవ్రాల్.ఈ ప్రతిపాదనకు శాసనసభాపక్షం ఆమోదం తెలిపింది.ఇక, మంగళవారం సాయంత్రం కేజీవ్రాల్ సిఎం పదవికి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది. సాయంత్రం లెఫ్ట్ నెంట్ గవర్నర్ ను కలిసి తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ కు అందజేయనున్నారు. సిఎం పదవికి రాజీనామా చేయనున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ సంచలన ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ప్రజలు తనకు సర్టిఫికెట్ ఇచ్చేంతవరకూ ముఖ్యమంత్రి పదవిలో ఉండబోనని స్పష్టంచేశారు. సీఎం కుర్చీ నుంచి దిగిపోయి.. మధ్యంతర ఎన్నికలకు వెళ్లి ప్రజల్లో తన విశ్వసనీయతను పరీక్షించుకుంటా నని ప్రకటించారు. మద్యం విధానానికి సంబంధించిన కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేజీవ్రాల్ గతవారమే తిహాడ్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ క్రమంలోనే మంగళవారం కేజీవ్రాల్ తన పదవికి రాజీనామా చేయనున్నారు. ఈమేరకు లెఫ్టనెంట్ గవర్నర్ (ఎల్జీ) వీకే సక్సేనాను కలిసేందుకు ఆయన అపాయింట్‌మెంట్ కోరగా సాయంత్రం 4.30 గంటలకు సమయం కేటాయించినట్లు రాజ్‌భవన్ వర్గాలు వెల్లడించాయి. కేజీవ్రాల్ రాజీనామాను ఎల్జీ ఆమోదించిన తర్వాత.. కొత్త సీఎంగా ఆతిశీ పేరును ఆప్ ఎమ్మెల్యేలు గవర్నర్‌కు సమర్పించనున్నారు. సెప్టెంబరు 26–27 తేదీల్లో దిల్లీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. ఆ సమావేశాల్లోనే ఆతిశీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు ఆప్ వర్గాలు వెల్లడించాయి. ఈసారి డిప్యూటీ సీఎంగా ఎవరినీ ప్రకటించే అవకాశాలు లేవని తెలుస్తోంది. దిల్లీ అసెంబ్లీకి వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే నవంబరులోనే మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలని కేజీవ్రాల్ డిమాండు చేస్తున్నారు. అయితే, ఎన్నికల సంఘం మాత్రం ముందస్తుకు సుముఖంగా లేదని తెలుస్తోంది. ఫిబ్రవరిలోనే ఈసీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు సమాచారం.కాగా, మద్యం పాలసీ కేసులో కేజీవ్రాల్ ఇటీవలే బెయిల్ పై విడుదలయ్యారు. అయితే, బెయిల్ మంజూరు చేస్తూ.. సిఎం కార్యాలయానికి వెళ్లకూడదని, అధికారిక ÷ల్స్ పై సంతకం చేయకూడదని కేజీవ్రాల్ ను సుప్రీం కోర్టు ఆదేశించింది. దీంతో కేజీవ్రాల్ సిఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించిన సంగతి తెలిసిందే.

దిల్లీ రాజకీయాల్లో పరిచయం అక్కర్లేని పేరు

ఆప్ నావను ఎన్నికల్లో ఒడ్డెకకించే బాధ్యత ఆమెదే

ఆప్‌లో తారాజువ్వలా దూసుకొచ్చిన యువ కెరటం

ఉన్నత విద్యావంతురాలిగా సమర్థత కలిగిన నేత అతిశి

న్యూఢిల్లీ, నీలగిరి వార్త ప్రతినిధి

ఆతిశీ మార్లీనా సింగ్..పేరు దిల్లీ రాజకీయాల్లో పెద్దగా పరిచయం అక్కర్లేదు. కేజీవ్రాల్ తర్వాత పార్టీలోని ఉద్ధండులను పక్కనపెట్టి మరీ ముఖ్యమంత్రి పీఠాన్ని కట్టబెట్టింది. ఇక అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆమె దిల్లీ ప్రభుత్వాన్ని నడపనున్నారు. తన వాగ్దాటితో ప్రతిపక్షాలను ముప్పుతిప్పలు పెట్టడంలో ఆమె దిట్ట. ఉన్నత విద్యావంతురాలు కావడంతో దిల్లీ ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలనే మార్చేసిన ఘనత ఆమెది. మద్యం కుంభకోణంతో దుమ్ముకొట్టుకుపోయిన ఆప్ ప్రతిష్ఠను నిలబెట్టే బాధ్యతను ఇప్పుడు పార్టీ అగ్రనాయకత్వం ఆమె భుజస్కంధాలపై పెట్టింది. కేజీవ్రాల్ బెయిల్‌పై బయటకు వచ్చిన వెంటనే తాను రాజీనామా చేయనున్నట్లు ప్రకటించడం రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. దీంతో ఆతిశీ, గోపాల్ రాయ్, కైలాశ్ గెహ్లోత్, సౌరభ్ భరద్వాజ్, సునీతా కేజీవ్రాల్ వంటి వారి పేర్లు తెరపైకి వచ్చాయి. మనీశ్ సిసోదియాపై కేసులు ఉండటంతో ఆయన ఊసే లేదు. దిల్లీ సీఎం కేజీవ్రాల్‌కు అత్యంత సన్నిహితుల్లో ఆతిశీ మినహా అందరూ మద్యం కేసులో జైలుకు వెళ్లారు. మార్చి 21న ఆయన కూడా అరెస్టు కావడంతో ఆప్ పగ్గాలు చేపట్టడానికి ద్వితీయశ్రేణి నాయకత్వం కరవైంది. నాడు ఆతిశీ పేరు తెరపైకి వచ్చినా.. కేజీవ్రాల్ జైలు నుంచే ప్రభుత్వాన్ని నడపాలని నిర్ణయించుకొన్నారు. ఆ సమయంలో ఆతిశీ అన్నీ తానై సౌరభ్ భరద్వాజ్‌తో కలిసి పార్టీని ముందుకు నడిపారు. ఓవైపు లోక్‌సభ ఎన్నికలు ముంచుకొస్తుండటంతో నాడు మీడియాలో పార్టీపై ప్రతిపక్షాల దాడులను సమర్థంగా ఎదుర్కొన్నారు. హరియాణా నుంచి దిల్లీకి రోజుకు 100 మిలియన్ గ్యాలెన్ల నీటిని విడుదల చేయడం లేదంటూ ఏకంగా జూన్‌లో నిరాహార దీక్ష చేపట్టారు. ఆ సమయంలో ఆమె ఆరోగ్యం క్షీణించడంతో ఆస్పత్రి పాలయ్యారు. దిల్లీ మంత్రులైన మనీశ్ సిసోదియా, సత్యేంద్ర జైన్ అరెస్టై జైలుకు వెళ్లడంతో వారి పోర్టుఫోలియోల్లో చాలా వాటి భారం ఆతిశీపైనే పడింది. ఆమె 14 శాఖలను చూస్తున్నారు. వీటిల్లో ఎడ్యుకేషన్, ÷నాన్స్, ప్రణాళికా విభాగం, పీడబ్ల్యూడీ, జల, విద్యుత్తు, ప్రజాసంబంధాలు వంటి శాఖలు ఆమె వద్దే ఉన్నాయి. 2015–18 వరకు నాటి విద్యాశాఖ మంత్రి మనీశ్ సిసోదియాకు సలహాదారు హోదాలో విద్యాశాఖను చూడటం ఆతిశీకి కలిసి వచ్చింది. అప్పట్లో విద్యావ్యవస్థలో ప్రవేశపెట్టిన హ్యాపీనెస్ కరికులం, ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ కరికులం అందరి దృష్టినీ ఆకర్షించింది. విద్యార్థుల భావోద్వేగాలపై దృష్టిపెట్టడం, వారిలో పలురకాల స్కిల్స్‌ను పెంపొందించడంపైనా దృష్టిపెట్టారు. ఆ తర్వాత ఆమె విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆమె చేపట్టిన విద్యా సంస్కరణలను పార్టీ తరచూ ఎన్నికల ప్రధాన అజెండాగా ప్రచారం చేస్తుంటుంది. పార్టీ మొత్తంలోనే ఆతిశీ ఉన్నత విద్యావంతురాలు కావడం రాజకీయాలకు బాగా కలిసొచ్చింది. దిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. అనంతరం రోడ్స్ స్కాలర్‌షిప్‌పై ఆక్స్‌ఫర్డ్‌లో విద్యాభ్యాసం చేశారు. ఆప్‌లో చేరడానికి ముందు ఆమె ఏడేళ్లపాటు మధ్యప్రదేశ్‌లోని గ్రామీణప్రాంతాల్లో సేంద్రియ వ్యవసాయం, విద్యాభ్యాసంపై పని చేశారు. చాలా ఎన్‌జీవోలతో కలిసి పనిచేసిన అనుభవం ఆమెకు ఉంది. 2015లో మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వా జిల్లాలో జరిగిన జల్ సత్యాగ్రహంలో పాల్గొన్నారు. ఈ సమయంలోనే ఆప్ సభ్యులతో పరిచయాలు ఏర్పడి.. పార్టీ ఆవిర్భావ సమయంలో సభ్యత్వం తీసుకొన్నారు. 2013 ఎన్నికల మేనిఫెస్టో డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యురాలిగా బాధ్యతలు నిర్వహించారు. తొలినాళ్లలో పార్టీ పాలసీ తయారీలో ఆమె కీలక భూమిక పోషించారు. ఇది పట్టణ, మధ్యతరగతి వర్గాల్లో ఆప్‌నకు మంచి ఇమేజ్ ఇచ్చే అంశం. ఆతిశీ 1981 జూన్ 8న జన్మించారు. ఆతిశీ పేరు మధ్యలో 'మార్లీనా' అనే పేరు చేర్చడం వెనక ఓ ఆసక్తికర అంశం ఉంది. ఆమె తల్లిదండ్రులు విజయ్ సింగ్, త్రిప్త వాహి ప్రొఫెసర్లు. వారు కార్ల్ మార్క్స్, లెనిన్ పేర్లలోని కొన్ని భాగాలను కలిపి 'మార్లీనా' అనే పేరును చేర్చారు. 2018 ఎన్నికల ముందు నుంచి ఆతిశీ తన ఇంటి పేరును వాడటం మానేశారు. 2003లో ఆక్స్‌ఫర్డ్ నుంచి హిస్టరీలో మాస్టర్స్ చేశారు. ఆ తర్వాత 2005లో రోడ్స్ స్కాలర్ షిప్ ఆమెకు లభించింది.

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక మన కోసం మన వార్త

సంపాదకీయం...

'పంజరంలో చిలుక'

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ సందర్భంగా కేంద్ర నేర పరిశోధన సంస్థ (సిబిఐ)పై కేంద్ర ప్రభుత్వ రాజకీయ ప్రభావం మరో మారు చర్చకొచ్చింది. శుక్రవారం కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేసే ఉత్తర్వుల్లో దేశ సర్వోన్నత న్యాయస్థానం సిబిఐనుద్దేశించి వెలిబుచ్చిన ఆగ్రహం దిగజారిన ఆ సంస్థ పనితీరును తెలియజేస్తుంది. ప్రతిపక్ష నేతలపై రాజకీయ కక్షతో మోడీ ప్రభుత్వం సిబిఐ, ఇ.డి వంటి దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతోందని ఆందోళన చెందుతుంటే, వాటిని ప్రత్యర్థి పార్టీల రాజకీయ ఆరోపణలుగా బిజెపి తోసిపుచ్చింది. స్వయాన సుప్రీం కోర్టే ఆ మాటంటుంటే బిజెపి ఏం సమాధానం చెబుతుంది? దేశంలోనే సిబిఐ అనేది అత్యున్నత నేర పరిశోధన సంస్థ అని, అలాంటి సంస్థ మిగతా సంస్థల కంటే అత్యున్నతంగా వ్యవహరించాల్సి ఉంటుందని సుప్రీం సిబిఐకి గడ్డి పెట్టడంలో ఆశ్చర్యపడాల్సిందేమీ లేదు. ఎందుకంటే, కేంద్రంలో బిజెపి వచ్చాక సిబిఐ పరిశోధిస్తున్న కేసులు, ప్రతిపక్ష నేతల అక్రమ నిర్బంధాలతో సిబిఐ కేంద్ర ప్రభుత్వ పెద్దల డైరెక్షన్‌లో పని చేస్తోందని ఎవరికైనా అర్థమవుతుంది. అందుకే పంజరంలో బంధింపబడిన చిలుక అనే భావన కలగకుండా చూసుకోవాలని సుప్రీం సిబిఐకి తలంటింది. కేజ్రీవాల్ కేసునే చూసుకుంటే ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అవకతవకలు జరిగాయని, అక్రమంగా డబ్బులు చేతులు మారాయన్న అభియోగాలపై మార్చి 21న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసింది. ఆ నాటి నుంచి ఆరు నెలలుగా ఆయన జైలులోనే ఉన్నారు. ఎన్నికల ప్రచారం కోసం మధ్యలో మూడు వారాల మధ్యంతర బెయిల్ వచ్చింది. కాగా ఇ.డి కేసులో సుప్రీం నుంచి బెయిల్ మంజూరైన సమయాన, కస్టడీలో ఉండగానే జూన్ 26న కేజ్రీవాల్‌ను సిబిఐ అరెస్ట్ చేసింది. కేజ్రీవాల్ జైలు నుంచి బయటకు రాకూడదన్న మోడీ ప్రభుత్వ లక్ష్యానికనుగుణంగా సిబిఐ పని చేసిందని తెలుస్తూనే ఉంది. అందుకే, గతంలో ఈ న్యాయస్థానం సిబిఐని పంజరంలో చిలుకతో పోల్చిందని గుర్తు చేస్తూ, అటువంటి భావనలు కలగకుండా చూసుకోవాలని సిబిఐకి సుప్రీం జడ్జి భుయన్ మొట్టికాయలు వేయాల్సి వచ్చింది.

ఎలాంటి విచారణ లేకుండా ఒక వ్యక్తిని జైలులో ఉంచడం స్వేచ్ఛను హరించడమేనని ధర్మాసనంలోని మరో జడ్జి సూర్యకాంత్ పేర్కొనడం మానవ హక్కులను చిదిమేస్తున్న సిబిఐకి, ఆ సంస్థను నడిపిస్తున్న మోడీ సర్కారుకు చెంపపెట్టు. ఒకప్పుడు సిబిఐ అంటే ఎంతటి క్లిష్టమైన కేసులనైనా ఛేదిస్తుందని, బాధితులకు న్యాయం జరుగుతుందని విశ్వాసం ఉండేది. రాను రాను సిబిఐపై రాజకీయ ప్రేరేపితం ఎక్కువ కావడంతో ఆ సంస్థపై అపనమ్మకం గూడు కట్టుకుంటోంది. కేంద్రంలో బిజెపి వాచ్చాక ఈ పదేళ్లల్లో సిబిఐ విశ్వసనీయత కోల్పోయింది. సిబిఐకి కేసు వెళ్లడమంటే అది సమాధి అవుతుందన్న పేరు సార్థకమైంది. మన రాష్ట్రంలోనే చూసుకుంటే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అక్రమాస్తుల కేసుల విచారణ సాగదీత పెద్ద ఉదాహరణ. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐ అసమర్థత వ్యూహాత్మకంగానే కనిపిస్తోంది. అంతర్వేది రథం దగ్ధం కేసు ఏమైందో తెలీదు. గతంలో టిడిపి నేత కోడెల శివప్రసాద్ ఇంటిలో బాంబు పేలుడు, పరిటాల రవి హత్య, మధ్యప్రదేశ్‌లో వ్యాపం కుంభకోణం వంటి వాటిని చూస్తే సిబిఐ నిబద్ధత ప్రశ్నార్థకంగానే కనిపిస్తుంది. సిబిఐ కేసుల విచారణ, ఛార్జిషీట్ల దాఖలు, అసలైన నిందితులకు శిక్షలు సిబిఐ పెర్ఫార్మెన్స్‌ను మసకబారుస్తున్నాయి. ఇ.డి కేసులో బెయిల్ ఇస్తూ సుప్రీం ధర్మాసనం కేజ్రీవాల్ సి.ఎం కార్యాలయానికి, సెక్రటేరియట్‌కు వెళ్లకూడదని, అధికారిక ఫైళ్లపై సంతకాలు చేయకూడదని షరతులు విధించింది. సిబిఐ కేసులో బెయిల్ మంజూరు చేసిన మరో ధర్మాసనం ఆ షరతుల జోలికి వెళ్లకుండా వాటినే కొనసాగించింది. రాజ్యాంగబద్ధంగా ప్రజలెన్నుకున్న ప్రభుత్వానికి, దాని అధినేత విధుల నిర్వహణకు కోర్టు షరతులు భంగం కలిగిస్తాయి. ఈ విషయంపై కోర్టు ఉత్తర్వులు ప్రజాస్వామ్యవాదులకు అసంతృప్తి కలిగిస్తాయి.

ఉద్యోగులకు తలొగ్గిన సెబీ

సమస్యలను పరిష్కరించుకుంటామని హామీ

ముంబయి :

సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజి బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) ఉద్యోగుల డిమాండ్‌కు తలొగ్గింది. పని ప్రదేశంలో తమపై తీవ్ర ఒత్తిడి ఉందని.. తమ పట్ల సెబీ ఛైర్‌పర్సన్ మాధబి బుచ్ వ్యవహారశైలి అభ్యంతరకరంగా ఉందని ఇటీవల కొందరు ఉద్యోగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పని సంస్కృతి విధానంపై ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేయడంపై.. వారిపై బయటి వ్యక్తుల ప్రోద్బలం ఉందంటూ సెబీ ఈ నెల 4న ఓ పత్రికా ప్రకటన విడుదల చేసింది. దీనిపై ఉద్యోగులు నిరసన వ్యక్తం చేయడంతో వెనక్కి తగ్గింది. ఇకపై ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను అంతర్గతంగానే పరిష్కరించుకుంటామని సోమవారం స్పష్టం చేసింది. ఈ అంశం లో ఇటీవల ఉద్యోగుల ప్రతినిధులతో జరిపిన చర్చల్లో తాము ఓ అంగీకా రానికి వచ్చినట్లు వెల్లడించింది. ఇకపై సంస్థకు సంబంధించిన అంతర్గత వ్యవహారాలు నిర్ణీత సమయంలో అంతర్గతంగానే పరిష్కరించుకోవాలని నిర్ణయానికొచ్చామని, ఇందుకోసం ఓ విధానం ఏర్పాటు చేసుకుంటామని తెలిపింది. భారత సెక్యూరిటీ మార్కెట్‌ను అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దిన ఘనత ఉద్యోగులకు దక్కుతుందని పేర్కొంది.

మహీంద్రా కొత్త ఎల్‌సివి వీరో ప్రారంభ ధర రూ.7.99 లక్షలు

ముంబయి : ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ మహీంద్రా లిమిటెడ్ కొత్తగా తేలికపాటి వాణిజ్య వాహనం (ఎల్‌సివి)లో వీరోను విడుదల చేసింది. డీజిల్, సిఎన్‌జిలో మూడు రకాల వేరియంట్లను సోమవారం ఆవిష్కరించింది. వీటి ధరల శ్రేణిని రూ.7.99 లక్షల నుంచి రూ.9.56 లక్షలుగా నిర్ణయించింది. ఈ సందర్భంగా మహీంద్రా ఆటోమోటివ్ డివిజన్ ప్రెసిడెంట్ విజరు నక్రా మాట్లాడుతూ.. డ్రైవర్లకు ఇది అత్యంత సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఎల్‌సివి ఎయిర్ బ్యాగ్, ఎసి, సహా మొబైల్ సర్జింగ్, 26.03 సెంటీమీటర్ల స్మార్ట్ డిస్‌ప్లే, రివర్స్ పార్కింగ్ కెమెరా, ఉంటుందన్నారు. డ్రైవర్ అలసిపోయినప్పుడు నిద్రించడానికి పోల్డేబుల్ సీట్‌ను డిజైన్ చేశామన్నారు. 1600 కిలోల పేలోడ్ సామర్థ్యం కలిగిన ఈ వాహనంలో డీజిల్ వేరియంట్ లీటర్‌కు 18.4 కిలోమీటర్లు, సిఎన్‌జి 19.2 కిలోమీటర్ల మైలేజీ అందిస్తుందన్నారు. ఇందులో విద్యుత్ వాహన వేరియంట్‌ను కూడా అందుబాటులోకి తేనున్నామన్నారు. వీరోను ముఖ్యంగా పట్టణ ప్రాంత రవాణకు అనుగుణంగా అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇది తమ కంపెనీ వాహన అమ్మకాలను మరింత పెంచనుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

ఇఇఎస్ఎల్‌కు 'ఇంపాక్ట్ ప్లేయర్ అవార్డు

సిఐఐ రజతోత్సవంలో అందజేత

అమరావతి బ్యూరో :

కేంద్ర విద్యుత్‌శాఖకు చెందిన ప్రభుత్వరంగ సంస్థ ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఇఇఎస్ఎల్)కు 'ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు దక్కింది. 2023-24 సంవత్సరానికిగాను భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) 25వ వార్షికోత్సవం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డు అందజేశారు. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ (బిఇఇ) మీడియా సలహాదారు ఎ.చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఉజాలా పథకంతోపాటు దేశవ్యాప్తంగా విభిన్న పరిశ్రమల్లో విజయవంతంగా ఇంధన సామర్థ్య కార్యక్రమాలను అమలు చేసినందుకుగాను ఇఇఎస్ఎల్‌కు ఈ అవార్డు దక్కిందని వెల్లడించారు. ఎల్ఇడి దీపాల ఏర్పాటుతో భారతదేశ లైటింగ్ పరిశ్రమ గతిని మార్చడంలో ఇఇఎస్ఎల్ కీలకపాత్ర పోషించిందని తెలిపారు. 36 కోట్ల ఎల్ఇడి బల్బుల పంపిణీతోపాటు 3.5 లక్షల కిలోమీటర్ల రహదారుల్లో 1.3 కోట్ల వీధి దీపాలను అమర్చారని వివరించారు. తద్వారా ఇందన పొదుపుతోపాటు పర్యావరణానికి భారీగా లబ్ధి చేకూరిందని తెలిపారు. ఈ సందర్భంగా బిఇఇ సెక్రటరీ మిలింద్ దేవరా మాట్లాడుతూ స్వచ్ఛ ఇంధనం దిశగా భారత్ దూసుకెళ్తోందని వెల్లడించారు. ఉజాలా, పెర్ఫామ్-అచీవ్-ట్రేడ్ (పిఎటి) వంటి కీలకమైన ఇంధన సామర్థ్య కార్యక్రమాల అమలుతో వివిధ రంగాల్లో ఇంధన వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తున్నట్లు తెలిపారు. ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతగానో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా ఇందన సామర్థ్య కార్యక్రమాల అమలుపై మరింత దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలను స్థిరంగా అమలు చేయడం ద్వారా హైదరాబాద్, అమరావతి ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడతాయని పేర్కొన్నారు. ఇంధన సామర్థ్య కార్యక్రమాల అమలులో కృషిచేసిన ఇఇఎస్ఎల్ బృందానికి ఆ కంపెనీ సిఇఒ విశాల్ కపూల్ అభినందనలు తెలిపారు. ఉజాలా పథకం వల్ల దేశం 9,586 మెగావాట్ల పీక్ డిమాండ్‌ను తప్పించుకోవడమే గాక ఏటా రూ.19,152 కోట్లు ఆదా చేసుకోగలుగుతుందని వెల్లడించారు. ఇఇఎస్ఎల్‌మార్ట్.ఇన్ ద్వారా ఇంధన సామర్థ్య ఉపకరణాలను అందుబాటు ధరల్లో విక్రయిస్తున్నట్లు సేల్స్, కమ్యూనికేషన్స్ అధిపతి అనిమేష్ మిశ్రా తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం ఇంధన సామర్థ్య రంగంలో ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు.



వంట నూనెలు ప్రియం

న్యూఢిల్లీ : ప్రస్తుత పండగ సీజన్‌లో వంట నూనెలు ప్రియం కానున్నాయి. వంట నూనెలపై ప్రాథమిక దిగుమతి సుంకాన్ని కేంద్రప్రభుత్వం 20 శాతం పెంచింది. దేశంలో ఎక్కువగా వాడుతున్న పామాయిల్, సోయానూనె, సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతులు తగ్గితే డిమాండ్ పెరిగి వాటి ధరలు పెరిగే అవకాశం ఉంది. దేశీయంగాను ప్రత్యామ్నాయం లేకపోవడంతో దిగుమతి సుంకం పెంచడం ద్వారా వినియోగదారులపై భారం పడనుందని మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. పెంచిన దిగుమతి సుంకాలు శనివారం నుంచి అమల్లోకి వచ్చాయి. ప్రపంచంలోనే అత్యధికంగా వంట నూనెలను దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో భారత్ టాప్‌లో ఉంది. ప్రతి ఏడాది దేశీయంగా వినియోగించే వంట నూనెల్లో 70 శాతం కంటే ఎక్కువ ఇతర దేశాల నుంచే దిగుమతి చేసుకుంటోంది. ప్రధా నంగా అర్జెంటీనా, బ్రెజిల్, రష్యా, ఉక్రెయిన్ నుంచి వంట నూనెలను కొనుగోలు చేస్తోంది. ఇండోనేషియా, మలేషియా, థాయిలాండ్ నుంచి పామాయిల్ దిగుమతి జరుగుతుంది. మొత్తం దిగుమతుల్లో పామాయిల్ వాటా 50 శాతంగా ఉంది. దేశీయ నూనె గింజల రైతులను ఆదుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దేశంలో ముడి పామాయిల్, సోయానూనె, సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ సెస్‌ను వసూలు చేస్తుండడంతో గతంలో ఉన్న దిగుమతి సుంకం 5.5 శాతాన్ని 27.5 శాతానికి పెంచినట్లయ్యింది. రిఫైన్డ్ పామాయిల్, సోయా ఆయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతులపై గతంలో ఉన్న 13.75 శాతం సుంకాన్ని 35.75 శాతానికి చేర్చుతూ కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ జారీచేసింది. వచ్చే వారం నుంచి పెరిగిన ధరలు వినియోగదారులపై ప్రభావం చూపవచ్చని న్యూఢిల్లీలోని డీలర్లకు చెందిన గ్లోబల్ ట్రేడ్ హౌజ్ పేర్కొంది.

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక మన కోసం మన వార్త

బిజినెస్..

యూనియన్ బ్యాంక్ ఆకర్షణీయ ఎఫ్‌డి ప్లాన్

Union Bank of India

హైదరాబాద్ :

ప్రభుత్వ రంగ సంస్థ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యుబిఐ) ఖాతాదారుల నుంచి డిపాజిట్లను ఆకర్షించడానికి కొత్త ప్లాన్‌ను ఆవిష్కరించింది. 333 రోజుల కాలపరిమితితో యూనియన్ సమృద్ధి స్కీంను ప్రవేశపెట్టింది. ఇందులో కనీసంగా రూ.1,000 నుంచి రూ.3 కోట్ల లోపు డిపాజిట్ చేయడానికి వీలుంది. ఈ స్కీంపై సాధారణ ప్రజలకు 7.40 శాతం వార్షిక వడ్డీని చెల్లించనుంది. సీనియర్ సిటిజన్లకు 7.90 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్లకు 8.15 శాతం వడ్డీని అందిస్తున్నట్లు యూనియన్ బ్యాంక్ తెలిపింది. ఎఫ్‌డి కాలపరిమితి ముగియక ముందే ఉపసంహరించు కోవడానికి వీలుంది. అయితే మధ్యంతరంగా ఎఫ్‌డిని ఉపసంహరించుకుంటే ఒక్క శాతం వడ్డీని తగ్గించుకోని చెల్లించనుంది. తమ అన్ని శాఖల్లోనూ సమృద్ధి స్కీం పథకం అందుబాటులో ఉంటుందని ఆ బ్యాంక్ తెలిపింది.

జీఎస్టీ ఎగవేతల విలువలు రూ.2 లక్షల కోట్లు

న్యూఢిల్లీ :

జీఎస్టీ ఎగవేతల విలువ 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.2.01 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఇందుకు సంబంధించి 6,084 కేసులను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ (డీజీజీఐ) గుర్తించింది. ఆన్‌లైన్ గేమింగ్, బీఎఫ్ఎస్ఐ, ఇనుము, రాగి, స్క్రాప్ విభాగాల్లో అత్యధిక ఎగవేతలు నమోదయ్యాయని డైరెక్టరేట్ వెల్లడించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 4,872 కేసులు నమోదు కాగా, ఎగవేతల విలువ రూ.1.01 లక్షల కోట్లుగా ఉంది. డీజీజీఐ వార్షిక నివేదిక ప్రకారం%% పన్ను చెల్లించకపోవడానికి సంబంధించిన ఎగవేత కేసుల్లో 46 శాతం రహస్యంగా సరఫరా, తక్కువ మూల్యాంకనం, 20 శాతం నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు (ఐటీసీ) సంబంధించినవి కాగా 19 శాతం ఐటీసీని తప్పుగా పొందడం, రివర్సల్ చేయకపోవడం వంటివి ఉన్నాయి. 2023-24లో ఆన్‌లైన్ గేమింగ్ రంగంలో 78 కేసుల్లో గరిష్టంగా రూ.81,875 కోట్ల ఎగవేత జరిగింది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ అండ్ ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగం 171 కేసుల్లో రూ.18,961 కోట్ల ఎగవేతలను నమోదు చేసింది.

తెలంగాణ తల్లికి క్షమాపణ.

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మందమర్రి పట్టణంలోని బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ రహదారి కేంద్రంగా తెలంగాణ తల్లి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మేడిపల్లి సంపత్, జంగిల్ రవీందర్ లు మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ మహాత్మా గాంధీ మార్గంలో శాంతియుతంగా తమ వాదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. రేపు వచ్చేది తమ ప్రభుత్వమే అంటూ త్యాగాల తెలంగాణ తల్లికి ప్రభుత్వపరంగా గుర్తింపు గౌరవం ఇచ్చి చూసుకుంటామని అన్నారు. సింగరేణి కార్మికులకు లాభాల వాటా ప్రకటించాలని లేని యడల నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పుకు క్షమించాలి కోరుతు తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షిరాభిషేకం చేసి పాపా విముక్తి ప్రసాదించాలని బిఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజా రమేష్, ఓరుగొండ రాజశేఖర్, బడికెల సంపత్, ఈశ్వర్, బండురి సూరిబాబు, అబ్బాస్, సదానందం, కనకయ్య, తిరుపతి రెడ్డి, బొరిగం వెంకటేష్, మేడిపల్లి మల్లేష్, జితేందర్ రెడ్డి ఇతర పట్టణ నాయకులు, టీబీజీకేస్ నాయకులు, వార్డు అధ్యక్షులు, యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం పోరాడుతాం- మిర్యాల రాజిరెడ్డి.

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

సింగరేణి సంస్థలో పెరిగిపోతున్న కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల జోక్యంతో సంస్థ మనుగడే ప్రశ్నార్థకంగా మారి ప్రమాదంలో పడిందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి ఆరోపించారు. సింగరేణి రక్షణ కోసం మరో పోరాటం అనివార్యం అని సంస్థ మనుగడ కోసం కార్మికులు నడుంబిగించాలని కార్మికులకు మిర్యాల రాజిరెడ్డి మంగళవారం పిలుపునిచ్చారు. సంస్థ నియమ, నిబంధనలకు విరుద్ధంగా పనిచేయాలని అధికారులపై కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు తీవ్రమైన ఒత్తిడి తీసుకు వస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. సంస్థ అభివృద్ధి, విస్తరణ కోసం కాకుండా వ్యక్తిగత పనులు చేయాలని పాలకుల ఆదేశాలను పాటించని అధికారులపై వేటుకు సిద్ధపడటం దుర్మార్గపు పాలనకు ప్రతీక అన్నారు. సింగరేణిలో జనరల్ మేనేజర్ స్థాయి అధికారులను తీవ్ర పదజాలంతో దూషిస్తున్న కొందరు ఎమ్మెల్యేల తీరును ఆయన తప్పు పట్టారు. గత పాతికేళ్లుగా సింగరేణి స్పోర్ట్స్ కోఆర్డినేటర్ గా గెలిచిన కార్మిక సంఘం సూచనల మేరకు నియమించేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యేలు సిఫారసులేఖలు, పైరవీలతో ఇవ్వడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. కొత్తగా బదిలీ వర్కర్లుగా సంస్థలో చేరిన ఉద్యోగులను సర్ఫేస్ లో పని కల్పించాలని అధికారుల పై ఒత్తిడి చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. మెడికల్ బోర్డు లో అందినకాడికి దండుకొని బహిరంగంగా భారీ ఎత్తున అవినీతి జరుగుతున్నదని ఇది చివరకు అధికారుల పోస్టింగులలో కూడా ప్రజాప్రతినిధుల జోక్యం అవినీతి క్యాన్సర్ ల వ్యాపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల బదిలీలు, ప్రమోషన్లు, క్వార్టర్ల కేటాయింపులో కూడా ప్రజాప్రతినిధులు నేరుగా అధికారులను ఆదేశించడం అన్యాయానికి పాలుపడటం తప్ప మరొకటి కాదని అన్నారు. సి.ఎస్.ఆర్ నిధులు కూడా దుర్వినియోగం అవుతున్నాయని, సింగరేణి నిధులను ఇష్టానుసారంగా కాంగ్రెస్ ప్రభుత్వం వాడుకుంటుందని పేర్కొన్నారు. బదిలీ వర్కర్ తో పాటు ఇతర ఉద్యోగ నియామక పత్రాలను కార్మికుల హక్కుగా సాధించుకున్నవి సైతం ముఖ్యమంత్రి చేతుల మీదగా ఇప్పించి ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం సిగ్గుపడాల్సిన విషయమన్నారు. ఇటీవల కాలంలో సింగరేణి సంస్థ చేపట్టే ప్రతి పనిలో ప్రజాప్రతినిధుల జోక్యం వలన అధికారులు స్వేచ్ఛ స్వతంత్రంగా, నిర్భయంగా సంస్థ అభివృద్ధి కోసం పనిచేయలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ముక్కు సూటిగా నిబంధనలకు అనుగుణంగా పనిచేసే అధికారులను భయపెట్టి, బురద చల్లి పదవీ నుంచి తప్పించాలని కుట్రలు పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. సింగరేణి సంస్థ మనుగడకు ప్రజాప్రతినిధుల తీరు గొడ్డలి పెట్టుగా మారిందని ప్రజా ప్రతినిధులను కట్టడి చేయాలని, సంస్థ నియమ నిబంధనల మేరకు నడుచుకునే విధంగా కార్మికులే కదలాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. సింగరేణి సంస్థ తమ అస్తిత్వం అని పిడికెడాంత ఆత్మగౌరవం కోసం పిడికిలి బిగించి ప్రజాప్రతినిధుల భారీ నుండి తమను సంస్థను కాపాడుకోవడానికి కార్మికులు నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు.

బాధ్యతతోనే భావి తరాలకు భవిష్యత్- ఎన్ బలరామ్

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మందమర్రి యువ కార్మికులు శ్రమ శక్తిని చాటితేనే సింగరేణికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ప్రజా పాలన దినోత్సవంలో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. సింగరేణి భవన్ వేదికగా మంగళవారం జరిగిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం మాట్లాడారు. సింగరేణిలో ప్రస్తుతం 50 శాతం కన్నా ఎక్కువ మంది యువత విధులు నిర్వర్తిస్తున్నారని. ఈ యువ శక్తి సంఘటితంగా తమ శ్రమ శక్తిని చాటితే కంపెనీకి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని స్పష్టం చేశారు. రానున్న ఐదేళ్లలో కంపెనీ 60 వేల టర్నోవర్ ను సాధించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సింగరేణి వ్యాపార విస్తరణ దిశగా వేగంగా ముందుకు వెళ్తోందన్నారు. ముఖ్యంగా రానున్న రోజుల్లో రాజస్థాన్ లో సోలార్ పవర్ ప్లాంట్, సింగరేణిలో మూసివేసిన ఉపరితల గనుల్లో పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్లు, ఎస్టీపీపీలో మరో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్, ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాక్కు సమీపంలో 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ నిర్మాణం, రాష్ట్రంలో 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ తదితర అనేక వినూత్న ప్రాజెక్టులతో సింగరేణి ఉజ్వల భవితకు పునాదులు వేస్తున్నట్లు తెలిపారు. సంస్థ అభివృద్ధికి, ఈ ప్రాంత యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగ కల్పనలో కార్మికులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకుల తోడ్పాటు అత్యవసరమన్నారు. సమష్టిగా లక్ష్య సాధనకు కృషి చేస్తే దేశంలోనే అగ్రగామి సంస్థగా సింగరేణిని ఉన్నత స్థాయిలో నిలపడం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం (కో ఆర్డినేషన్) ఎస్.డి. ఎం.సుభానీ, జీఎం (మార్కెటింగ్) డి.రవి ప్రసాద్ అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

847 కుటుంబాలకు 15.54 రూ.కోట్ల మంజూరు పత్రాలు పంపిణీ

సిరిపురం సోలార్ వ్యవసాయ పంపు సెట్లు పైలెట్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఎంపిక

భూమిలేని రైతు కూలీలకు ఆర్థిక సహాయం 12 వేలు

సేంద్రియ వ్యవసాయ సాగు ఉత్పత్తుల మార్కెటింగ్ కు ప్రత్యేక కొనుగోలు వ్యవస్థ

నాగులవంచలో దళిత బంధు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ

దళితుల బంధు లబ్ధిదారులు ఆర్థికంగా ఎదగాలి

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం(చింతకాని), నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 17:

దళితబంధు పథకాన్ని వినియోగించుకుని లబ్ధిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచించారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి, చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని వంకాయలపాటి రామయ్య ఫంక్షన్ హాల్ లో చింతకాని మండల దళితబంధు లబ్ధిదారుల మిగులు నిధుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, లబ్దిదారులకి మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తితో పని చేసే భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనమైన నేపథ్యంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ప్రకటించిన ప్రజాపాలన దినోత్సవాన్ని వ్యతిరేకించిన వారు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించినట్టే అవుతుందని తెలిపారు. చింతకాని మండలంలోని దళిత కుటుంబాలన్నింటికి దళిత బంధు పథకం మంజూరులో భాగంగా, 3,462 కుటుంబాలు ఎంపిక చేయడం జరిగిందని, మొదటి, రెండవ విడతలో సంపూర్ణంగా దళిత బంధు సాయం అందని 847 కుటుంబాలకు ప్రత్యేక అధికారుల ద్వారా సర్వే చేయించి మంగళవారం 15 కోట్ల 54 లక్షల 32 వేల 629 రూపాయల మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వ్యాపారం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, దళిత బంధు యూనిట్స్ ను లబ్ధిదారుల నుంచి కొనడానికి వీలులేదని, బెదిరించి తీసుకువెళ్లడం నేరమని, లబ్ధిదారులను బెదిరించి తీసుకువెళ్లిన యూనిట్స్ ను తిరిగి తీసుకువచ్చి అప్పగించాల్సిన బాధ్యత ప్రత్యేక అధికారులు, జిల్లా యంత్రాంగం తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, ఎస్సి, ఎస్టీ లకు రూ. 6 లక్షల ఆర్థిక సహాయం అందించబోతున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమై ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడానికి పెనుభారమైన ఆనాటి పాలన పరిస్థితులను సరిచేసి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి ఒకటవ తేదీన ఉద్యోగులకు వేతనాలు ఇస్తున్నామని అన్నారు. గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇవ్వడంతో పాటు కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి సోలార్ రూఫ్ టాప్ ద్వారా సౌర విద్యుత్తు ఉత్పత్తి చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామని, దీని ద్వారా ఉత్పత్తైన విద్యుత్తులో గృహ యజమాని వినియోగానికి పోను మిగిలిన విద్యుత్తును ప్రభుత్వం కొనుగోలు చేసి డబ్బులను అందజేస్తుందని అన్నారు. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సోలార్ వ్యవసాయ పంపుసెట్లు తీసుకొస్తున్నామని, సోలార్ వ్యవసాయ పంపు సెట్ల ద్వారా మిగిలిన కరెంటును ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అదనపు ఆదాయం కల్పిస్తుందని అన్నారు. మధిర నియోజకవర్గం సిరిపురం గ్రామాన్ని సోలార్ వ్యవసాయ పంపు సెట్ల ఏర్పాటుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలలో భాగంగా ఈ సంవత్సరం భూమిలేని నిరుపేదలకు నేరుగా వారి ఖాతాల్లో 12 వేల రూపాయలు జమ చేస్తామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వచ్చే ఐదు సంవత్సరాల్లో మహిళా సంఘాలకు లక్ష కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వాములు చేసే విధంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని, మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, ఈ ప్లాంట్లు ఉత్పత్తి చేసే సోలార్ విద్యుత్తును ప్రభుత్వమే కొనుగోలు చేసి మహిళలకు ఆదాయం సమకూరుస్తుందని అన్నారు. శాసనసభ్యుడుగా తనను గెలిపించిన మధిర నియోజకవర్గం ప్రజలు తలెత్తుకునే విధంగా రాష్ట్రంలో పాలన అందించడం జరుగుతుందని, ప్రజా సంక్షేమం కోసం ప్రతిక్షణం పని చేస్తానని. సంపద సృష్టించి, సృష్టించిన సంపద ప్రజలకు అందించడం కోసమే మీ శాసనసభ్యుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పని చేస్తాడని తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ దళితబంధు యూనిట్లు కొనడం, అమ్మడం నేరమని, ఇట్టిదానిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఇంచార్జ్ ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా అధికారులు/గ్రామ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచంతో పోటీపడేలా ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది

అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ

సన్న వడ్లకి రూ.500 బోనస్

పంటల బీమా పథకం వంటి రైతు సంక్షేమం కార్యక్రమాల అమలు

జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రభుత్వ నియామకాలు

మున్నేరు వరద బాధితులను సంపూర్ణంగా ఆదుకుంటాం

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్17:

విద్యా, వైద్యం, వ్యవసాయం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన, సాగునీటి రంగం, పారిశ్రామిక అభివృద్ధి, అడ్వాన్స్ టెక్నాలజీ వినియోగం వంటి ప్రాధాన్యత రంగాలలో ప్రపంచంతో పోటీపడే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిథిగా విచ్చేసి గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ఆయన తన సందేశాన్ని అందజేశారు.సాహిత్య ఉద్యమంలో, తెలంగాణ ప్రాంతం రాజుల పాలన నుంచి విముక్తికి చేసిన ఉద్యమంలో ఖమ్మం జిల్లా కీలకపాత్ర పోషించిందన్నారు. సాహిత్యం, సాంస్కృతిక ఉద్యమానికి బీజాలు వేసిన, ఆది శ్రీకృష్ణ దేవరాయ స్ఫూర్తితో వచ్చిన గ్రంథాలయ ఉద్యమం, మూడవ ఆంధ్ర మహాసభలు ఖమ్మం, మధిర ప్రాంతాలలో జరిగాయని, అల్లీ నగర్ ప్రాంతానికి చెందిన మహనీయుడు ఒట్టి కొండ రామకోటయ్య బాల్యం నుంచి నాటి జాతీయ ఉద్యమాల స్ఫూర్తితో ప్రజా పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. ముదిగొండ, గోకినేపల్లి, వెంకటాయపాలెం, మధిర, తెల్దారుపల్లి, ఎర్రుపాలెం, రావినూతల, గోవిందాపురం మొదలగు ప్రాంతాలు నిత్య పోరాట క్షేత్రాలుగా ఉన్నాయని, బొమ్మ కంటి సత్యనారాయణ, రావెల్ల సత్యం, రావెల్ల వెంకటరామారావు లాంటి ఎందరో మహనీయులు సాయుధ పోరాటంలో భాగం అయ్యారన్నారు. తెలంగాణ ఏర్పాటు చారిత్రక అనివార్యంగా మేధావులు భావించారని, తెలంగాణ సాహిత్య ఉద్యమానికి డాక్టర్ సి.నారాయణరెడ్డి, దాశరథి కృష్ణమాచారి వంటి ఎందరో రచయితలు తెలంగాణ రచయితల సంఘం ఏర్పాటు చేసి పట్టణాలు, గ్రామాలలో పర్యటించిన నాలుగు సంవత్సరాల పాటు ఉద్యమ స్ఫూర్తి రగిలించారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో జరిగిన విరోచిత పోరాటాల ఫలితంగా మన ప్రాంతం రాజుల పాలన నుండి ప్రజాస్వామ్య భారతదేశంలో 1948 సెప్టెంబర్ 17న విలీనం కావడం జరిగిందని, దీనిని ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకోవాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్యారంటీ పథకాల అమలుకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఆడబిడ్డలకు తొలి ప్రాధాన్యత కల్పిస్తూ ప్రారంభించిన మహాలక్ష్మి పథకం క్రింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం, మన జిల్లాలో ఇప్పటి వరకు కోటి 79 లక్షలకు పైగా జీరో టికెట్లను మహిళలకు జారీ చేశామని, దీని ద్వారా మహిళలు దాదాపు 84 కోట్ల 32 లక్షల రూపాయలు ఆదా చేయడం జరిగిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా పథకం క్రింద జిల్లాలో 3 లక్షల 94 వేల 753 మంది వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లను సబ్సిడీపై సరఫరా చేసి సంబంధిత లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో 11 కోట్ల 19 లక్షల సబ్సిడీ సొమ్ము జమ చేయడం జరిగిందని అన్నారు.గృహజ్యోతి పథకంతో పేదల ఇంటిలో వెలుగు నింపామని, గృహ జ్యోతి ద్వారా మన జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల 57 వేల 995 వినియోగదారులకు ప్రతి నెలా జీరో బిల్లులు జారీ చేస్తూ విద్యుత్ పంపిణీ సంస్థలకు ప్రభుత్వం 49 కోట్ల 97 లక్షల సబ్సిడీ చెల్లించడం జరిగిందని తెలిపారు. నిరుపేదలు సైతం కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి ఖరీదైన వైద్యం పొందాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచిందని, ఖమ్మం జిల్లాలో మొత్తం 10 వేల 876 మంది పేదలు ఆరోగ్యశ్రీని వినియోగించుకుని చికిత్స పొందారని, ఇందుకుగాను ప్రభుత్వం 22 కోట్ల 90 లక్షలు ఖర్చు చేసిందని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున ఈ ఆర్థిక సంవత్సరంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నాం. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల వరకు రుణాలను మాఫీ చేశామని, జిల్లాలోని 1,15,180 మంది రైతుల రుణ ఖాతాలకు సంబంధించి 766 కోట్ల 66 లక్షల పైగా రుణమాఫీ చేయడం జరిగిందని, అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రైతు భరోసా పథకాన్ని అర్హులైన రైతులకు వర్తింపజేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, భూమి లేని రైతు కూలీల కుటుంబాలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం ఈ సంవత్సరం నుంచే ప్రారంభిస్తామని తెలిపారు. సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లించాలని నిర్ణయించిందని, పంటల బీమా పథకాన్ని ఈ సంవత్సరం నుంచి వర్తింపజేసే దిశగా, రైతు చెల్లించాల్సిన ప్రీమియంను ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద జిల్లాలో ఆయకట్టుకు సాగునీరు అందించే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, రాష్ట్రంలో అన్ని రంగాల వారికి నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తున్నామని, 2030 నాటికి విద్యుత్ డిమాండ్ ను అంచనా వేస్తూ ఉత్పత్తి పెరిగే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామాలలోని రైతులకు పూర్తిస్థాయిలో సోలార్ పంప్ సెట్లు ఏర్పాటు చేస్తామని, దీని ద్వారా రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు జాబ్ క్యాలెండర్ ప్రకటించామని, జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రభుత్వ నియామకాలు పారదర్శకంగా భర్తీ చేస్తున్నామని, ప్రైవేటులో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించేందుకు వారి నైపుణ్యాలు పెంపొందించే దిశగా స్కిల్ యూనివర్సిటీతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 63 ఐటీఐ కేంద్రాలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు .పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందజేసేందుకు నైపుణ్య కేంద్రాలలో పారిశ్రామికవేత్తలను భాగస్వామ్యం చేశామని, క్యాంపస్ దశలోనే విద్యార్థులకు ఉద్యోగం లభించేలా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యా వ్యవస్థను ప్రోత్సహించే దిశగా విద్యా కమిషన్ ను ప్రభుత్వం నియమించిందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని, అంగన్వాడి కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్లో మార్చుతున్నామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 ఎకరాల స్థలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ విద్యార్థుల కోసం సమీకృత మోడల్ స్కూల్స్ నిర్మించబోతున్నామని, ప్రస్తుత సంవత్సరం 120 కోట్లు పైగా ఖర్చు చేసి దాదాపు 50 నుంచి 60 సమీకృత మోడల్ స్కూల్స్ ప్రారంభించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పటిష్టంగా శాంతిభద్రతలు నిర్వాహణకు చర్యలు తీసుకుంటున్నామని, డ్రగ్స్ వాడకంపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు. దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా కురిసిన కుండపోత వర్షాల కారణంగా ఖమ్మంలో మున్నేరు నదీ 40 అడుగులకు పైగా ఉధృతంగా ప్రవహించి వరదలతో ముంచేత్తిందని, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల ప్రాణాలు కాపాడుతూ సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేయడంలో జిల్లా యంత్రాంగం, అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేశారని ఉప ముఖ్యమంత్రి ప్రశంసించారు. వరదల వల్ల ఇల్లు దెబ్బ తిన్న 15 వేల 96 కుటుంబాలకు 16 వేల 500 రూపాయల చొప్పున పంపిణీ చేశామని, పంట నష్టం జరిగిన ప్రతి ఎకరాకు పదివేల రూపాయల పరిహారం, ఆస్తి, పశు నష్టం జరిగిన వాటికి పరిహారాన్ని అందజేస్తామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజలకు సందేశాన్ని ఇచ్చిన తర్వాత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. జిల్లా పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఎన్ .పి.డి. సి.ఎల్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్ లను సందర్శించారు. చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని వినియోగించుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు.

Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

బుధవారం 18-09-2024

ప్రధాని పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. బి వి జయ నాగేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (17 సెప్టెంబర్)

భారత ప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మిగనూరు సోమప్ప సర్కిల్లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా రక్తదాతలను అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. దేశం కోసం జీవితాన్ని అంకితం చేసి వరుసగా మూడోసారి ప్రధానిగా ఎన్నికైన మహా నాయకుడు మోడీ గారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న పత్తి, వేరుశనగ పంటలను పరిశీలించిన వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ బుట్టా రేణుక

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (17 సెప్టెంబర్)

గోనెగండ్ల మండలం వేముగోడు, హంద్రీకైరవాడి గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పత్తి,వేరుశనగ, పంట పొలాలను పరిశీలించిన వైయస్ఆర్ సిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుట్టా రేణుక ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు ఎమ్మిగనూరు నియోజవర్గంలో దెబ్బతిన్న పంటలకు తక్షణమే అధికారులు పంట భీమ నమోదు చేసి, ప్రభుత్వం నష్టపరిహారాన్ని రైతులకు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట వాతావరణం పైన ఆధారపడి ఉంటుంది కాబట్టి వర్షాలు లేకపోయిన ,వర్షాలు ఎక్కువైనా, పంటలు దెబ్బతింటాయి.ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి కాబట్టి తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించి నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి తెలియజేశారు. వర్షానికి తడిసిన వేరుశనగ,పత్తి పంటలను మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి అని కోరారు అలాగే ప్రమాదంలో గాయపడిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు బొజ్జప్ప రవి కోటకొండ మధు భాషలను పరామర్శించారు ఈ కార్యక్రమంలో బుట్టాశివనీలకంఠ,వేముగోడు కృష్ణారెడ్డి, అల్వాల ప్రమోద్ రెడ్డి,గోనెగండ్ల బందేనవాజ్,మురళినాయుడు మన్సూర్,దొరబాబు,గోవిందుకాశీ విశ్వనాథ్ ఆయా గ్రామ నాయకులు,కార్యకర్తలు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆల్బెండుజాల్ టాబ్లెట్లు పంపిణీ

పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 17

జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఎడవల్లి ఎంపీపీ ఎస్ స్కూల్ నందు వైద్య ఆరోగ్యశాఖ మరియు స్కూల్ టీచర్స్ ఆధ్వర్యంలో ఆల్బెండుజాల్ టాబ్లెట్లు పంపిణీ జరిగింది వైద్య సిబ్బంది దగ్గర ఉండి పిల్లలందరికీ ఆల్బెండు జల్ టాబ్లెట్ మింగించడం జరిగింది అనంతరం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమము పంచాయితీ కార్యదర్శి ఆధ్వర్యంలో పిల్లలు మానవ హారంగా ఏర్పడి పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించి వైద్య ఆరోగ్యశాఖ మరియు స్కూల్ టీచర్స్ అంగన్వాడీ కార్యకర్త లు పాల్గొనగా స్వచ్ఛతహి కార్యక్రమం గురించి అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ కొర్ర పోలు పిహెచ్సి హెల్త్ సూపర్వైజర్ రాఘవేంద్రరావు మరియు ఏఎన్ఎం సరస్వతి బాయ్ ఆశా కార్యకర్తలు మరియు స్కూలు సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు పంచాయితీ కార్యదర్శి మరియు మలేరియా సూపర్వైజర్ కే ఇజ్రాయిల్ పాల్గొన్నారు అనంతరం కొర్రపోలు పిహెచ్సి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎస్.కె మొహిద్దిన్ ఆధ్వర్యంలో కొత్తూరు ఎంపీపీ ఎస్ స్కూల్ నందు జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం లో భాగంగా స్కూల్ పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను ఏఎన్ఎం మూగమ్మ స్కూల్ టీచర్ సమక్షంలో మింగించడం జరిగినది.

నేటికీ కొనసాగుతున్న కుల వ్యవస్థ.. కుల వ్యవస్థను రూపుమాపాలి

పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 17.

నేటికీ కొనసాగుతున్న కుల వ్యవస్థను, రూప్ మాపాలని,గ్రామాలలో పట్నాలలో కుల వ్యవస్థ కొనసాగుతుందని, పాలకులు అటువంటి ఏమీ లేదని చెబుతూనే నానాటికి కుల వ్యవస్థ పెంచి పోషిస్తున్నారని దళిత హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి కరవాది సుబ్బారావు మంగళవారంఅన్నారు. పెద్ద దోర్నాల మండలం చిన్న దోర్నాల గ్రామం నందు దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా అధ్యక్షులు పూర్ణ కంటి తిరుమలయ్య అధ్యక్షతన దళితుల స్థితిగతులపై సమీక్ష సమావేశం మంగళవారం జరిగింది. పూర్ణ కంటే తిరుమలయ్య మాట్లాడుతూ దేశంలో రాష్ట్రములో నేటికి కుల వ్యవస్థ రూపుమాపలేదని, పాలకులు దళితులను ఓట్లు బ్యాంకు గా చూస్తూ వారి ఓట్లు దండుకొని గద్దెనెక్కిన తర్వాత వారి స్థితిగతులు ఎటువంటి మార్పులు తీసుకురాక పోగా, అంటరాని వారికి వివక్షత చూపిస్తున్నారని అన్నారు దళితులకు మౌలిక సదుపాయాలు సరిగా లేక ఎస్సీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి యమహా వై రాజయ్య,దానమయ్య,పెద్ద దావీదు, ఏ బు, జి ప్రసాద్, రాజు,వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

దళితులకు మతస్వేచ్ఛ కల్పన రాజ్యాంగపు హక్కు : "డాక్టర్ బాబూరావు"

(విశ్రాంత అదనపు డిజిపి)

- స్వేచ్ఛకు భంగం కల్పించే రాష్ట్రపతి ఉత్తర్వును రద్దు చేయాలి : "పులుగుజ్జు సురేష్ "
- న్యాయం కోసం సుప్రీమ్ కోర్టులో వ్యాజ్యం : "ఫ్రాంక్లిన్ సీజర్" (సుప్రీమ్ కోర్టు లాయర్)
- మతం పేరుతో దళితులను విభజించవద్దు : "ఫా.బోస్కో"
- దళితులకు నిరాకరించబడిన మత స్వేచ్ఛ : "జస్టిస్ బాలకృష్ణన్ కమిషన్

బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావుగౌడ్): నీలగిరివార్త

హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో దళితులకు నిరాకరించబడిన మత స్వేచ్ఛ "జస్టిస్ బాలకృష్ణన్ కమిషన్" జస్టిస్ చేయగలదా..? అనే అంశం మీద " సివిల్ రైట్స్ ఇనిషియేటివ్ ఇంటర్నేషనల్ (సి.ఆర్ .ఐ.ఐ) నిర్వహించిన "మేధావుల సదస్సు" లో ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు విశ్రాంత అదనపు డిజిపి "డాక్టర్ కూచిపూడి బాబూరావు" నేతృత్వంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 74 సంవత్సరాల గణతంత్ర భారతదేశంలో రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ హక్కులు దళితులకు వర్తించడం లేదని,అనాదిగా ఫలితంగా అణచివేయబడిన దళితులు స్వతంత్ర దేశంలో ప్రాథమిక హక్కులు లేకుండా జీవించాల్సిన దుస్థితి చోటు చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు.వేలాది కులాలుగా విభజించబడిన సమాజంలో ఎస్ సి,ఎస్ టి,బి సి,జనరల్ అనే నాలుగు పదాల కింద సమాజాన్ని సమైక్యంగా ఉంచడానికి రాజ్యాంగం ఇచ్చిన హామీకి విరుద్ధంగా 1950 ఉత్తర్వు వున్నదని అన్నారు. దళిత క్రైస్తవ సమస్య పరిష్కారం కోసం 2022లో నియమించిన జస్టిస్ బాలకృష్ణన్ కమిషన్ యొక్క విధి విధానాలు ఎలా ఉండబోతున్నాయి,కమిషన్‌కు సమర్పించ వలసిన నివేదిక, దళితులకు రాజ్యాంగబద్ధంగా వర్తించవలసిన సంక్షేమ, ఆర్థిక అంశాలకు అడ్డు తగిలే శాసనపరమైన అంశాలను తొలగించుకోవడం కోసం న్యాయపరంగా ఉన్న అవకాశాల పరిశీలన వంటి అంశాల మీద ఆయన ప్రసంగించారు. అనంతరం ప్రముఖ జర్నలిస్ట్ సామాజిక రాజకీయ విశ్లేషకులు " పులుగుజ్జు సురేష్ " మాట్లాడుతూ ఏ మతానికి సంబంధం లేని లౌకిక భారతదేశంలో మత పరమైన రిజర్వేషన్ల కల్పన రా జ్యాంగ విరుద్ధమని హోమ్ శాఖామంత్రి అమిత్ షా, ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అనేక సందర్భాల్లో పేర్కొన్నారు అదే సందర్భంలో మతం మెలిక వేసి మతాన్ని అడ్డుపెట్టి దళితులకు మత స్వేచ్ఛను నిరాకరించడం,1950 లో రాష్ట్రపతి తెచ్చిన ఉత్తర్వును అడ్డుగోడగా పెట్టి దళితుల ప్రగతిని, సంక్షేమాన్ని అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధం కాదా..? అని ప్రముఖ జర్నలిస్ట్ సామాజిక రాజకీయ విశ్లేషకులు " పులుగుజ్జు సురేష్ " ప్రశ్నించారు. అలాగే స్వేచ్ఛ ఆర్టికల్ 25లో పౌరులకు రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ 1950 ఉత్తర్వు అతి ప్రజాస్వామ్యాన్ని నవ్వులపాలు చేసిందని, హిందూవేతర మతాలను అనుసరించే దళితులను షెడ్యూల్ కులాల వారిగా గుర్తించమని చెప్పిన ఉత్తర్వు ప్రకారం 30 కోట్ల దళితులకు ప్రాథమిక హక్కులు ప్రశ్నార్థకమయ్యాయని ఇంత పెద్ద సమస్య నిర్లక్ష్యానికి గురైందని వెంటనే పార్లమెంటులో చర్చించాలని ఆయన ప్రసంగించారు. ఇంతేకాకుండా గత 20 సంవత్సరాలుగా దళితులకు మత స్వేచ్ఛ అంశం మీద సుప్రీం కోర్టులో కేసు నలిగి పోతున్నదని,బెంచి మీదకు కూడా రావడం లేదని,సుప్రీం కోర్టు ద్వారా న్యాయం కోసం పోరాడుతున్న సుప్రీం కోర్టు న్యాయవాది న్యాయం కోసం ప్రజలు కూడా పోరాడాలని ఆయన ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం "ఫా. బాస్కో "మాట్లాడుతూ దళితులు,క్రైస్తవంలో చేరిన వారు వేరుకాదని,ఇద్దరి సామాజిక స్థితి ఒకటేనని, సంక్షేమానికి,ఉద్యోగాల కల్పనకు అడ్డుగా ఉన్న మతాన్ని తొలగించాలని జడ్ రంగనాథ్ మిశ్రా కమీషన్ ఇచ్చిన నివేదికను ఫా. బాస్కో వివరించారు. తదుపరి తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ మతం మెలికను అడ్డు తొలగించడానికి అవసరమైన అన్ని రకాల చర్యలను ప్రభుత్వం తరపున తీసుకోవాల్సిన పద్ధతుల మీద ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోతామని,గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి చేసిన అసెంబ్లీ తీర్మానాన్ని మళ్లీ అసెంబ్లీలో మరొక తీర్మానం చేయడానికి గల అవకాశాలను పరిశీలించి జస్టిస్ బాలకృష్ణన్ కమిషన్ కు నివేదిక సమర్పిస్తామని " దీపక్ జాన్ "హామీ ఇచ్చారు.

చివరగా ఉస్మానియా యూనివర్సిటీ మాజీ డీన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ మూలవాసులైన దళితుల మీద విదేశీ ఆర్యుల పెత్తనమేందని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా మూలవాసులు తమకిష్టమైన దేవుళ్లను ఆరాధించడం ప్రజాస్వామ్య హక్కుఅని,దళిత పార్లమెంటు సభ్యులు చొరవ తీసుకొని చర్చించాలని సూచించారు, న్యాయమైన ప్రజల డిమాండుకు సంపూర్ణ మద్దతు తెలిపారు.రాజ్యంలోని మతోన్మాద శక్తులు దళితులను భయానికి గురిచేస్తున్నాయని వారి నుండి ప్రభుత్వం భద్రత కల్పించాలని,త్వరలో తెలంగాణకు పర్యటించనున్న జస్టిస్ బాలకృష్ణన్ కమిషన్ కు నివేదిక సమర్పిస్తామని ఈ సందర్భంగా సామాజిక మేధావులంతా ప్రసంగించారు.

కోసిగిలో ముదురుతున్న బాలప్ప తోటలోని భూమి పంచాయతీ

- బాలప్ప తోటలోని 12. ఎకరాల 50 సెంట్లపై భూమిపై పెరుగుతున్న వివాదాలు ....
- రెడ్ మార్క్ ఉన్న భూమిపై అగ్రిమెంట్ల ద్వారా అమ్మే ప్రయత్నం.....
- జిల్లా కోర్టులో వివాదం నడుస్తుండగా క్రయ విక్రయాలు ప్రయత్నాలు చేస్తున్నారని బాధితుడు ఆరోపణ...

మంత్రాలయం నీలగిరి వార్త (18సెప్టెంబర్)

మంత్రాలయం తాలూకా కోసిగి మండలంలో ఈ మధ్యన రియల్ ఎస్టేట్ వ్యాపారులు రెచ్చిపోతున్నారు. నష్టపోయేది సామాన్య ప్రజలే కదా తమ్ముకు ఏంటి అన్నట్లు వ్యవహరిస్తూ జిల్లా కోర్టులో వివాదం నడుస్తున్న భూములపై స్థానిక రిజిస్టర్ ఆఫీస్ లో రెడ్ మార్క్ లో ఉన్న భూమిని సైతం కొందరు మాకు సంబంధం లేని వ్యక్తులు మా పేరు చెప్పుకొని ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఎటువంటి రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండా కేవలం అగ్రిమెంట్‌ల మీద రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తూ ప్రజలను నిలువునా ముంచేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు వసంతరావు ఆరోపించారు.ఇటువంటి వారిని నమ్మి మోసపోవద్దని ప్రజలకు పత్రిక ముఖంగా వసంతరావు తెలియజేశారు మరి ముఖ్యంగా కోసిగి రైల్వే గేట్ పక్కన బలప్ప తోటలో ఉన్న సర్వేనెంబర్ 431ఏ మరియూ 443 లో 12 ఎకరాల 50 సెంట్ల భూమి పై తమ కుటుంబ సభ్యుల భాగ స్వామ్య పరిష్కారం కోసం కర్నూలు రెండవ అదనపు జిల్లా జడ్జి నాయ్యా స్థానంలో కేసు నంబర్ 15-2020 నడుస్తుందని ఈ సర్వే సంబరు గల భూమిలపై కేసును న్యాయస్థానం పరిధిలో ఉందని తెలియ జేశారు. గౌరవనీయులైన న్యాయ స్థానం ఈ భూమిని రెడ్ మార్క్‌లో ఉంచి కోర్టు ఉత్తర్వులు వెల్లడించే వరకు పై భూములపై భౌగోళిక లక్షణాలను మార్చకూడదని మార్చిన వారిపై చట్టపరమైన తీసుకుంటామని అలాగే పై సర్వే నంబర్లపై తమ భూమిపై ఎటువంటి క్రయవిక్రయాలు జరిపిన చట్టప్రకారం చల్లవని వసంతరావు తెలియజేశారు. పై సర్వే నంబర్లు పై కోర్టులో వివాదం నడుస్తోంది. కాబట్టి కోసిగి సబ్ రిజిస్టర్ లో కూడా రెడ్ మార్క్‌గా ఉంది అని దయచేసి ప్రజలు ఎవరు కొనుగోలు చేసి మోసపోవద్దని ఈ భూ ములపై ఎవరికైనా సందేహం ఉంటే తమను సంప్రదించాలని ఈ సందర్భంగా ఒక ప్రకటనలో వసంతరావు తెలియజేశారు.

ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 17

మండల కేంద్రమైన పెద్దదోర్నాలలోని శివసదనంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకలు ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి ఎనుముల. నాగేశ్వర రావు, పెద్ద దోర్నాల మండల బిజెపి కన్వీనర్ సురవరం. గండి వీరారెడ్డి., పెద్దారవీడు మండలం బిజెపి కన్వీనర్ బొచ్చు, కోటిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా శివసదనంలో కేక్ కట్ చేసి మిఠాయిలుపంపిణీ చేశారు.ఎర్రగొండపాలెం భారతీయ జనతా పార్టీఇన్చార్జి ఎనుముల నాగేశ్వరరావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పేదరి కు నిర్మూలనలో,ఉద్యోగులకు వ్యాపారులకుఅన్ని వర్గాల వారికి న్యాయం చేసిందన్నారు.భారతీయ జనతా పార్టీ ఉగ్ర వాదంపై ఉక్కు పాదం మోపి కత్తి పిరంగు,లేకుండా ఉగ్ర వాదాన్ని రూపుమాపారన్నారు.గుజరాత్ లో ఏకధాటిగా మూడుసార్లు ముఖ్యమంత్రిగా భారతదేశానికి ముచ్చటగా మూడు సార్లు ప్రధానమంత్రిగా ఎన్నుకోబడిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఘనముగా వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వము ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఎక్కడ కూడా అవినీతి మరకలు లేకుండా పరిపాలన చక్కగా సాగిస్తున్నారు. నిరుపేదలైన వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద పక్క గృహాలను నిర్మించి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. గిరిజనులైన చెంచులకు పీఎం జన్మన్ ప్రోగ్రాం ద్వారా రోడ్లు, నివాస గృహాలు, మంచినీటి వసతి, తదితర మౌలిక సదుపాయాలను కల్పించడంలో ప్రధానమంత్రి మోడీకి సాటి లేదన్నారు. ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు బెడ్లు, పండ్లు పంపించేసామన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి ఏనుముల నాగేశ్వరరావు, దోర్నాల మండల కన్వీనర్ సురవరం గండి వీరారెడ్డి, పెద్దారవీడు మండలం కన్వీనర్ బొచ్చు కోటిరెడ్డి,బొచ్చు మల్లారెడ్డి, షేక్ సయ్యద్ ఖాసిం పీరా అంబటి అల్లూరి రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి, రామలక్ష్మి రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు రావి క్రింది. సుబ్బరత్నం, షేక్ మాబు, కొప్పుల సుబ్బారెడ్డి,మౌలాలి, ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్. లావణ్య, డాక్టర్.అరుణ్ కుమార్, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 17

పెద్ద దోర్నాల మండల కేంద్రంలోని స్థానిక శివసదనంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకలను ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్, ఎనుముల నాగేశ్వరరావు, దోర్నాల పెద్దారవీడు మండలాల బిజెపి కన్వీనర్లు, గండివీరారెడ్డి, బొచ్చు కోటిరెడ్డి ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు,ఈ క్రమంలో శివసదనంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు, దోర్నాల మండలం భారతీయ జనతా పార్టీ కన్వీనర్ సురవరం గండి వీరారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పేదల పాలిట పెన్నిధి అని భారతదేశాన్ని ప్రగతి బాటలో ప్రధానమంత్రి నడిపిస్తున్నారని నిరుపేదలైన వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద పక్క గృహాలను నిర్మించి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయన్నారు, అదేవిధంగా గిరిజనులైన వారికి జన్మన్ ప్రోగ్రాం ద్వారా రోడ్లు, నివాస గృహాలు మంచినీటి వసతి, తదితర మౌలిక సదుపాయాలను కల్పించడంలో ప్రధానమంత్రి కి మోడీకి చాటిలేరన్నారు, అనంతరం ప్రభుత్వ వైద్యశాలలోరోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏనుమల నాగేశ్వరరావు, దోర్నాల పెద్దారవీడు మండలాల భారతీయ జనతా పార్టీ కన్వీనర్లు బొచ్చు కోటిరెడ్డి, సురవరం గండి వీరారెడ్డి, బొచ్చు మల్లారెడ్డి, అంబటి అల్లు రెడ్డి, షేక్ సయ్యద్ ఖాసిం పీరా, హర్షవర్ధన్ రెడ్డి, రామలక్ష్మి రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, రావి క్రింది సుబ్బరత్నం, షేక్ మాబు, కొప్పుల సుబ్బారెడ్డి, మౌలాలి, ప్రభుత్వ వైద్యులు, లావణ్య, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు,

ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి చరణ్

జహీరాబాద్ నీలగిరి వార్త 17:
జహిరాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కండెం నర్సింహులు అధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్చార్జి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆనంతరం మాట్లాడుతూ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో ప్రజాస్వామిక ప్రస్థానం ప్రారంభమైందని ప్రజలందరికీ ప్రజా పాలన ద్వారా సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పదేళ్ల తర్వాత తెలంగాణ జై కేతనాన్ని అధికారిక గీతం తో తెలంగాణ తల్లిని గౌరవించుకోవడం గర్వకారణం అని ప్రజాస్వామి కాస్పూర్తిని ప్రజా ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంకల్ సుభాష్, మురళి కృష్ణ గౌడ్, తిరుపతి రెడ్డి, ఖాజా మీయ, నయిమొద్దిన్, గౌసోద్దిన్, అఖీల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖలో నూతన ఆర్టిజన్ జేఏసీ కమిటీ ఏర్పాటు

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-
సూర్యాపేట జిల్లాలోని విద్యుత్ ఆర్టిజన్ నూతన జేఏసీ ఏర్పాటు చేశారు. సూర్యాపేట హుజూర్ నగర్ డివిజన్ లతో కూడిన జేఏసీ జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు గా, తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన మేడే మారయ్యను, ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించు కునేందుకు ఈ కమిటీని ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. కార్మికులకు కన్వర్షన్ వర్తింపచేయాలని అయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కొండా నకులుడు, వైస్ చైర్మన్ చిన్నపాంగి తిరుపయ్య, కో కన్వీనర్ అక్కినపల్లి శ్రీశైలం, ఆర్గనైజింగ్ సెక్రటరీ1 పొన్నాల రవీందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ హరిదాసు, సత్యం బాబు గౌరవ అధ్యక్షులు షేక్ జావీద్ , పాల్గొన్నారు .

ఇంజనీర్ వస్కుల సత్యనారాయణకు ఘన సన్మానం

దేవరకొండ నీలగిరి వార్త
మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీర్ల లోకానికి మార్గదర్శకులని లయన్స్ క్లబ్ సభ్యులు అన్నారు. ఇటీవల ఇంజనీర్స్ డే జరిగింది ఆ సందర్భాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణం లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ పుట్టంగండి ప్రాజెక్టు ఏడిగా ఇంజనీర్‌గా పనిచేస్తూ ఇటు లయన్స్ క్లబ్‌కు ప్రెసిడెంట్‌గా సేవలందిస్తున్నందుకుగాను ఆయనను సోమవారం ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో ఇంజనీర్ల పాత్ర వెల కట్టలేనిదని వారి నిర్మాణం చారిత్రాత్మకమని అన్నారు. ఇంజనీర్లను సన్మానించుకోవడం మన కర్తవ్యం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య గుద్దేటి జంగయ్య గాజుల రాజేష్ వనం శ్రీనివాసులు నీల బుచ్చయ్య కుంచకూరి లక్ష్మణ్ నీల రవికుమార్, గోవిందు కొండయ్య సముద్రాల ఆనంద్ కర్నాటి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:
శాసనసభ్యులు క్యాంపు కార్యాలయం నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్ రెండవ వార్డ్ కౌన్సిలర్ మహేశ్వరీ విద్యసాగర్ ,మైనారిటీ అధ్యక్షులు గఫార్ గారు, గణేష్ నాయక్, మహిపాల్, శంకర్ , వెంకట్, సుధాకర్, ప్రకాష్, మహిళా నాయకురాలు అరుణ, అశోక్ , రాజు, పాల్గొన్నారు.

మెదక్ మాజీ జడ్పిటిసి మామిళ్ళ కుటుంబానికి పరామర్శి

- మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

నీలగిరి వార్త: మెదక్ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 17:
బీ ఆర్ ఎస్.పార్టీ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్, మాజీ మెదక్ మండలం జడ్పిటిసి మామిళ్ళ ఆంజనేయులు మాతృమూర్తి గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో బాధ పడుతు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకుని బీ ఆర్ ఎస్ నాయకులు మామిళ్ళ ఆంజనేయులు స్వగ్రామం జక్కన్నపేటకు మాజీ మంత్రి హరీష్ రావు వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మామిళ్ల ఆంజనేయులు మాతృమూర్తి గంగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి వెంట మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర మాజీ ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, ఎరల్లో శ్రీనివాస్, నాయకులు మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,సైబర్ క్రైమ్ డిఎస్పీ సుభాష్ చంద్ర బోస్, అకిరెడ్డి కృష్ణరెడ్డి,రాజు,ప్రభు గౌడ్,మెదక్ పట్టణ 1 వ వార్డు కౌన్సిలర్ బీమరి కిషోర్,మాజీ పి ఏ సి ఎస్.చైర్మన్ సత్యవర్ధన్ రావు,సూఫీ భాయ్,లింగారెడ్డి బీమరి శ్రీనివాస్,రాచపల్లి శ్రీనివాస్,గంగాపూర్ సిద్దన్న,జక్కన్నపేట మాజీ సర్పంచ్ చామంతుల సత్యనారాయణ,సాప సాయిలు,మామిళ్ళ బాబు,మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,మామిళ్ళ శంకర్,బోయిని పాండరి, గాజిరెడ్డి పల్లి భీమయ్య, మామిళ్ళ పోచయ్య,కలకుంట్ల నర్సయ్య,కొంగోటి శంకర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకు జ్ఞాన బుద్ధ పౌర్ణిమ జాతీయ పురస్కారం

- ఘనంగా సత్కరించిన తెలుగు వెలుగు సాహితీ వేదిక

- అభినందించిన పలువురు ప్రముఖులు

ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 17:
మధిర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సహాయ అధికారి(ఏఎస్ సిడిఓ) గా పనిచేస్తున్న కొత్త వెంకటేశ్వరరావును తెలుగు వెలుగు జాతీయ సాహితీ వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలోని బాల భవన్ లో జ్ఞాన బుద్ధ పౌర్ణిమ జాతీయ పురస్కారం ప్రధానం చేసి ఘనంగా సత్కరించింది. ఉద్యోగం సామాజిక సేవా రంగాలలో విశేషమైన సేవలు అందించారు. అతని సేవలకుగాను కొత్తకు జ్ఞాన బుద్ధ పౌర్ణమి జాతీయ పురస్కారంకు తెలుగు వెలుగు జాతీయ సాహితీ వేదిక ఎంపిక చేసింది. ఈ మేరకు ఆయనకు శాలువా కప్పి మెమెంటో అందజేసి జ్ఞాన బుద్ధ పౌర్ణిమ పురస్కారంతో ఆదివారం ఘనంగా సత్కరించింది. పూర్వ నాసా శాస్త్రవేత్త చందు సాంబశివరావు, గుర్రం జాషువా వారసురాలు అమృత పూరి రేవతి, ఝాన్సీ లక్ష్మీబాయి వారసురాలు శాంతాబాయి, తెలుగు వెలుగు జాతీయ సాహితీ వేదిక అధ్యక్షులు బ్రహ్మశ్రీ పోలోజు రాజకుమార్ చేతుల మీదుగా జాతీయ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త వెంకటేశ్వరరావు చేస్తున్న సేవలను అభినందించారు.

ఖమ్మంలో కొత్తను సత్కరించిన గౌడ సంఘం
మధిర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సహాయ అధికారిగా పని చేస్తున్న కొత్త వెంకటేశ్వరరావు విధి నిర్వహణలో అధికారులు, సిబ్బంది, ప్రజల మన్ననలు పొందుతూ సామాజికపరంగా చేస్తున్నటువంటి సేవలను ఖమ్మం జిల్లా గౌడ సంఘం గుర్తించి ఆయనను మంగళవారం సత్కరించింది. తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్ స్వగృహంలో ఆయనకు శాలువా కప్పి సన్మానించింది. ఈ సందర్భంగా కత్తి నెహ్రూ గౌడ్ మాట్లాడుతూ కొత్త వెంకటేశ్వరరావు సామాజిక స్పృహ కలిగి సామాజికపరంగా అనేక సేవలు అందిస్తున్నారన్నారు. సమాజ సేవలో తల్లిదండ్రుల వారసత్వానికి పునికి పుచ్చుకొని ఉద్యోగ రీత్యా మంచి అధికారిగా మన్ననలు పొందుతూ ప్రజలకు సేవలు అందించడం అభినందనీయమన్నారు విజయవాడలో జరిగిన సన్మానం ఆయన పనితీరుకు అద్దం పడుతుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు అందించి ఉన్నతమైన శిఖరాన్ని అధిరోహించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా నాయకులు చిత్తలూరు నరసయ్య గౌడ్, మార్కం లింగయ్య గౌడ్ వడ్లకొండ శ్రీనివాసరావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసిన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 17 నీలగిరి వార్త:
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం నిర్మించాల్సిన స్థలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశ్యపూర్వకంగా రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుతో మంగళవారం కొక్కిరేణి గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులు గుగ్గిల అశోక్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ ఎస్ పార్టీ మండల సంయుక్త కార్యదర్శి పోలేపొంగువెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆరు గ్యారంటీలని ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. 1956 సంవత్సరంలోనే కంప్యూటర్లు తెలంగాణ రాష్ట్రంలో అందుబాటులో ఉన్నాయని, అంబేద్కర్ 1932 లో వయోజనలందరికీ బ్రిటిష్‌తో పోరాడి. ఓటు హక్కు కల్పిస్తే, కంప్యూటర్, ఓటు హక్కు రాజీవ్ గాంధీ అని చెప్పి సీఎం పదవిలో ఉండి చరిత్రను వక్రీకరించి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మాటలను ప్రజలు ఇక విశ్వసించారని ,తెలంగాణ రాష్ట్ర కోసమే ఏర్పడిన పార్టీ బి ఆర్ఎస్ అని తెలంగాణ ఆత్మ గౌరవం కోసం పని చేసే ఏకైక పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీనీ నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో, గంటా కృష్ణ, ఏలూరు వెంకట్రావు, సబ్బు రామారావు, గద్దల ఆంజనేయులు, ఏలూరు అప్పారావు, గుగ్గిల శేఖర్, భాషపొంగు పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

మమత మల్టి స్పెష్పాలిటీ హాస్పిటల్ ద్వారా మెగా వైద్య శిబిరం బుట్టాయి గూడెం

ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతినిది
బుట్టాయగూడెం విద్యా రోహిణి స్కూల్ ఆవర ణలో భారతదేశ ప్రధానమంత్రి వర్యులు నరేం ద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగామమత మల్టీస్పెషల్టి హాస్పటల్ ఆధ్వర్యంలో మెగా ఉ చిత మెడికల్ శిబిరం నిర్వహించారు,ఈ కా ర్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మెడికల్ క్యాంప్ మరియు రక్తదాన శిబిరాలను ప్రారం భించిన పోలవరం నియోజవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్న ప్రపంచ నాయకుడు నిస్వార్థ కర్మ యోగి ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలి యజేశారు మీకు మంచి ఆరోగ్యం దీర్ఘాయువు అందించాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని ఆయన దూర దృష్టితో కూడిన నాయకత్వంలో దేశం శాంతి శ్రేయస్సుతో ప్రపంచ కేంద్రంగా ఉద్భవించింది అని పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కా ర్యదర్శి కారాటం సాయి , కరాటం రెడ్డి బాబు , బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల కిషోర్ , బిజెపి జిల్లా కార్యదర్శి మాలతీ ,బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ ,పోల వరం బిజెపి ఇంచార్జ్ కొండేపాటి రామకృష్ణ , మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు , అడపా నాగరాజు సత్యనారాయణ రాజు మరియు కూటమి మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

హస్తినాపురం ఈస్ట్ కాలనీ ఫేస్ -3 లడ్డు రూ.75 వేలు

ఎల్బీనగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 17):
వినాయక చవితి ఉత్సవాలలో గణేష్ లడ్డు కు ఎంతో ప్రాధాన్యత, విశిష్టత ఉందో ఏటేటా జరిగే వేలం పాటలో భక్తులు పాల్గొన్నట్లు వింటూనే ఉంటాం,అదే తరహాలో ఈ ఏడాది గణేష్ ఉత్సవాలలో ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధి హస్తినాపురం ఈస్ట్ కాలనీ ఫేస్ -3 అసోసియేషన్ గణేష్ ఉత్సవ లడ్డు వేలం పాట మంగళవారం పోటా పోటీగా సాగింది. లడ్డు ను చివరకు హస్తినాపురం ఈస్ట్ కాలనీ ఫెస్ -3 కి చెందిన రిటైర్డ్ ఎంపిడివో గోపిరెడ్డి. సురేందర్ రెడ్డి, విమల దంపతులు వేలంపాటలో రూ. 75 వేలకు సొంతం చేసుకున్నారు. అనంతరం ఈ దంపతులు తమ కూతురు సిందూజ,అల్లుడు రాధాకృష్ణ రెడ్డి,నిదీష్ సిద్దు లతో కలిసి గణేష్ ఉత్సవాలలో పాల్గొన్ని ,అనంతరం ఉత్సవ కమిటీ ప్రతినిధుల చేతుల మీదుగా లడ్డు ను అందుకున్నారు. వారిని ఉత్సవ కమిటీ వారు,కాలనీ వాసులు అభినందించారు.

బాలపూర్ లడ్డు రూ.30 లక్షల 1వెయ్యి

హైదరాబాద్ నీలగిరి వార్త (సెప్టెంబరు 17):
వినాయక చవితి ఉత్సవాలలో గణేష్ లడ్డు కు ఎంతో ప్రాధాన్యత, విశిష్టత ఉందో ఏటేటా జరిగే వేలం పాటలో భక్తులు పాల్గొన్నట్లు వింటూనే ఉంటాం,అదే తరహాలో ఈ ఏడాది గణేష్ ఉత్సవాలలో మహేశ్వరం నియోజకవర్గం పరిధి బాలాపూర్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ లడ్డు వేలం పాట మంగళవారం పోటా పోటీగా సాగింది. లడ్డు ను చివరకు బాలాపూర్ కు చెందిన కొలను శంకర్ రెడ్డి దంపతులు వేలంపాటలో రూ.30 లక్షల 1 వెయ్యి కి సొంతం చేసుకున్నారు. అనంతరం ఈ దంపతులు తమ పిల్లలతో కలిసి గణేష్ ఉత్సవాలలో పాల్గొన్ని ,అనంతరం ఉత్సవ కమిటీ ప్రతినిధుల చేతుల మీదుగా లడ్డు ను అందుకున్నారు. వారిని ఉత్సవ కమిటీ వారు,కాలనీ వాసులు అభినందించారు.

యు.టి.ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్ 17:
టీ.ఎస్.యు.టి.ఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ నాంపల్లి, సుంకిశాల ,బండ తిమ్మాపురం, దేవత్ పల్లి రాజ్య నాయక్ తండ, చల్లవానికుంటమొదలైన పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను యు.టీ.ఎఫ్ సభ్యులుగా చేర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాంపల్లి మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ మాట్లాడుతూ గత నెలలో జరిగిన ఎస్జీటీ బదిలీలలో ప్రభుత్వం అప్రకటిత రేషనలైజేషన్ అమలు చేసిందని, తద్వారా ప్రస్తుతం పిల్లలు ఉన్న పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రభుత్వ బదుల మీద నమ్మకంతో చేరిన విద్యార్థులకు విద్యా బోధన సంకట స్థితిలో ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న చోట అదనపు ఉపాధ్యాయ పోస్టులు కల్పించి ఉపాధ్యాయ పోస్టులు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరియు ఉపాధ్యాయులకు రావాల్సిన డి.ఏ బకాయిలను వెంటనే ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల బాధ్యులు జింకల సత్యనారాయణ, బక్కదీ వంత, పల్లేటి వెంకటయ్య , శంకరయ్య,కొమ్ము నరేష్, చంద్రశేఖర్, రిస్పా జ్యోతి , శిరీష, స్వరూప పాల్గొన్నారు.

అధ్వాన రోడ్లు.. జనం అవస్థలు

- గోతులలో నిలిచిన ఆర్టీసీ బస్సు
- ధ్వంసమైన ఆర్అండ్బీ రహదారులకు కానరాని మరమ్మతులు

ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 17.
ముదిగొండ మండలంలో కొన్ని చోట్ల రోడ్లు గోతులతో దర్శనమిస్తున్నాయి. అధ్వానంగా ఉన్న పలు రహదారులపై ఒళ్లు గుల్లవుతోంది. ఖమ్మంనుంచి ముదిగొండ వెళ్లే రహదారి పైనిత్యం గ్రానైట్ లారీల కారణంగా గుంతలు పడ్డాయి. భారీ వాహనాలు, భారీ వర్షాలు, వరదల కారణంగా పలు చోట్ల ధ్వంసమైన, గుంతలు గురైన రహదారుల మరమ్మతుల గురించి ఎవరూ పట్టించుకోకపోవడంతో సమస్య జటిల మవుతోంది. మండలంలో ప్రధానంగా చిరుమర్రి, సువర్ణా పురం, ముదిగొండ, న్యూక్లీపురం, తదితర గ్రామాల్లో అం తర్గత రోడ్లు దెబ్బతిని ధ్వంసమయ్యాయి. సంబంధిత అధికా రులు మాత్రం పట్టించుకోవటం లేదని మండల వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతి అధికారులు చొరవ తీసుకొని ధ్వంసమైన రోడ్లను మరమ్మత్తులు చేయించాలని వాహనదారులు, ప్రయాణికులు, మండల వాసులు కోరుతున్నారు.

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 17:
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి అధ్యక్షులు గౌరవ శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు మహమ్మద్ షబ్బీర్ ఆదేశాల మేరకు జాతీయ జెండా డిసిసి అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు జా తీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.తదనంతరం అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనే శ్రీనివాస్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కారంగుల అశోక్ రెడ్డి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కౌన్సిలర్లు చాట్ల రాజేశ్వర్ పాత శివకృష్ణమూర్తి కన్నయ్య పాక రవి ప్రసాద్ మాజీ కౌన్సిలర్లు కైలాస లక్ష్మణరావు జొన్నల నర్సింలు సారంపల్లి రవి సత్యం లక్క పతిని గంగాధర్ చింతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యజ్ఞోత్సవంలో పాల్గొన్న ఉప్పల

నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 17:
విశ్వకర్మ జయంతి సందర్భంగా శ్రీ ఎల్బీనగర్ ప్రసన్నాం జనేయ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్నటువంటి శ్రీ విరాట్ విశ్వకర్మయజ్ఞం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో %పూజజ% ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసి డెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల చరాచర శక్తికి మూలకారుడు, సకల వృత్తుల వారికి పూజ్యనీయుడైన శ్రీ విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రజలందరికీ "విశ్వకర్మ జయంతి" శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని కుల సంఘాలకు అన్ని విధాలా కృషి చేస్తున్నాడు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విశ్వ బ్రాహ్మ ణులకు అండగా వుంటుంది అని ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల సాయి కిరణ్ ,కార్యనిర్వాహక అధ్య క్షులు కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు సల్వా చారి ఎల్బీ నగర్ నియోజకవర్గం అధ్యక్షులు పర్వతం శ్రీనివాస చారి ప్రధాన కార్యదర్శి ఆందోజు శ్రీనివాస చారి రాష్ట్ర ఉపాధ్య క్షులు జీవన్ యజ్ఞ కమిటీ అధ్యక్షులు నరేష్ , కొండల చారి సింహాద్రి చారి తదితరులు పాల్గొన్నారు.

847 కుటుంబాలకు 15.54 రూ.కోట్ల మంజూరు పత్రాలు పంపిణీ

నాగులవంచలో దళిత బంధు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ

దళితుల బంధు లబ్ధిదారులు ఆర్థికంగా ఎదగాలి

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం(చింతకాని), నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 17:
దళితబంధు పథకాన్ని వినియోగించుకుని లబ్ధిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచించారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి, చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని వంకాయలపాటి రామయ్య ఫంక్షన్ హాల్ లో చింతకాని మండల దళితబంధు లబ్ధిదారుల మిగులు నిధుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, లబ్దిదారులకి మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తితో పని చేసే భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనమైన నేపథ్యంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ప్రకటించిన ప్రజాపాలన దినోత్సవాన్ని వ్యతిరేకించిన వారు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించినట్టే అవుతుందని తెలిపారు. చింతకాని మండలంలోని దళిత కుటుంబాలన్నింటికి దళిత బంధు పథకం మంజూరులో భాగంగా, 3,462 కుటుంబాలు ఎంపిక చేయడం జరిగిందని, మొదటి, రెండవ విడతలో సంపూర్ణంగా దళిత బంధు సాయం అందని 847 కుటుంబాలకు ప్రత్యేక అధికారుల ద్వారా సర్వే చేయించి మంగళవారం 15 కోట్ల 54 లక్షల 32 వేల 629 రూపాయల మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వ్యాపారం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, దళిత బంధు యూనిట్స్ ను లబ్ధిదారుల నుంచి కొనడానికి వీలులేదని, బెదిరించి తీసుకువెళ్లడం నేరమని, లబ్ధిదారులను బెదిరించి తీసుకువెళ్లిన యూనిట్స్ ను తిరిగి తీసుకువచ్చి అప్పగించాల్సిన బాధ్యత ప్రత్యేక అధికారులు, జిల్లా యంత్రాంగం తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారం భించి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, ఎస్సి, ఎస్టీ లకు రూ. 6 లక్షల ఆర్థిక సహాయం అందించబోతున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమై ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడానికిహామీపెనుభారమైన ఆనాటి పాలన పరిస్థితులను సరిచేసి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి ఒకటవ తేదీన ఉద్యోగులకు వేతనాలు ఇస్తున్నామని అన్నారు. గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇవ్వడంతో పాటు కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి సోలార్ రూఫ్ టాప్ ద్వారా సౌర విద్యుత్తు ఉత్పత్తి చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామని, దీని ద్వారా ఉత్పత్తైన విద్యుత్తులో గృహ యజమాని వినియోగానికి పోను మిగిలిన విద్యు త్తును ప్రభుత్వం కొనుగోలు చేసి డబ్బులను అందజేస్తుందని అన్నారు. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సోలార్ వ్యవసాయ పంపుసెట్లు తీసుకొస్తున్నామని, సోలార్ వ్యవసాయ పంపు సెట్ల ద్వారా మిగిలిన కరెం టును ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అదనపు ఆదాయం కల్పిస్తుందని అన్నారు. శాసనసభ్యుడుగా తనను గెలిపించిన మధిర నియోజకవర్గం ప్రజలు తలెత్తుకునే విధంగా రాష్ట్రంలో పాలన అందించడం జరుగుతుం దని, ప్రజా సంక్షేమం కోసం ప్రతిక్షణం పని చేస్తానని. సంపద సృష్టించి, సృష్టించిన సంపద ప్రజలకు అందించడం కోసమే మీ శాసనసభ్యుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పని చేస్తాడని తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ దళితబంధు యూనిట్లు కొనడం, అమ్మడం నేరమని, ఇట్టిదానిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఇంచార్జ్ ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా అధికారులు/గ్రామ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

జెండా ఆవిష్కరించిన డిసిసి అధ్యక్షులు

ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 17:
జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మంగళవారం ప్రజా పాలన దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 ను ఎలా నిర్వహించుకోవాలనే దానిపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయనే ఈ రోజును కొందరు వీలిన ఇంకొందరు విమోచన దినోత్సవం అని సంబోదిస్తున్నారని రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిందని అందుకే ఈ శుభ దినాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా ప్రకటించిందని తెలియజేశారు. నాటి నిజాం నవాబుల రాచరిక పాలన నుండి తెలంగాణ ప్రజలు 1948 సెప్టెంబర్ 17 విముక్తి పొందారని, నేడు కెసీఆర్ అనే నయా నిజాం నుండి తెలంగాణ ప్రజలు విముక్తి పొందారని తెలిపారు. నిత్యం ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా ఫరిడ విల్లుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా అన్ని హామీలు అమలయ్యేలా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఆరు గ్యారెం టిలో రెండు గ్యారంటీ లను ప్రారంభించి చరిత్ర సృటించింది అని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఎన్నడూ లేనంతగా మున్నేరు పరి వాహక ప్రాంతంలో వరదలు సంభవిస్తే జిల్లాలో ఉన్న ము గ్గురు మంత్రులు కంటి మీద కునుకు లేకుండా అధికారులను వెంట తిప్పుకుంటూ ఎంతో మంది ప్రాణాలు కాపాడుకోవడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా మున్నెటి పరిసర ప్రాంత ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఒక సముద్రం అని అది ఎవరి చేతను అప్రతిష్ఠ పాలు కాదు అని ధీమా వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందేలా చూడటమే తమ కర్తవ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,కార్పొరేటర్ మలీదు వేంకటేశ్వర్లు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఐ ఎన్ టి యు సి సెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, దర్జి చెన్నారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్, గజ్జెల్లి వెంకన్న, బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,ఏలూరి రవి కుమార్, నగర ఓబిసిసెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, సంపటం నరసింహరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

బాణాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 17.
ఇక నుంచి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం' నిర్వహిం చాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో రిలీజ్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రభుత్వ కార్యాల యాలు, పట్టణ,గ్రామీణ స్థానిక సంస్థల్లో జాతీయ జెండా ఎగురవేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అందులో భాగంగా ముదిగొండ మండల పరిధిలో బాణాపురం గ్రామపంచాయతీ కార్యాల యంలో మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్ర పటా లకు పూలు వేసి నివాళులర్పించి,జాతీయ జెం డాని పంచాయతీ కార్యదర్శి అరేపల్లి రాజు ఎగురవేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఎ యన్ .యం.లు. గ్రామ దీపికలు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు....

కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

క్రమ శిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్య ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యం : అడిషనల్ కలెక్టర్ డి మధుసూదన్ నాయక్

ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 17.
ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా సందర్శించిన అడిషనల్ కలెక్టర్ డి మధు సూధన్ నాయక్.. ఈ సందర్భంగా సుమారు గంటన్నర సేపు పదవ తరగతి విద్యా ర్థినులతో విద్య పై ప్రేరణ కలిగించే అంశాలను ముఖా ముఖి మాట్లాడుతూ బాగా చదువుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలని పదవ తరగతి అనేది విద్యార్థి దశలో ఒక మలుపు అని అన్నారు. హాస్టల్లో చదివే విద్యార్థినులు బాగా చదువుకోవాలని ముఖ్యంగా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారని, గ్రామీణ ప్రాంతం నుండి, పేదరికం నుండి వచ్చిన వారే ఎక్కువ ఉం టారని, విద్యార్థులు సైతం అదే రీతిన కష్టపడి చదివి సమా జంలో ఉన్నత స్థానం పొందాలని అన్నారు. కష్టపడి చదివితే జీవితంలో స్థిరపడవచ్చు అని చెప్తూ.. ఈ సందర్భంగా స్వామి వివేకానంద సూక్తిని విద్యార్థులకు బోధిస్తూ "లక్ష్యానికి అడ్డం వచ్చేది, లక్ష్యాన్ని దూరం జరిపేది ఏదైనా విషం తో సమానమని" అన్నారు.. అలాగే ఎన్నో ప్రభుత్వ పాఠశాలలు చూసాను కానీ న్యూ లక్ష్మీపురం కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు చాలా చు రుకుగా అభినయంగా క్రమ శిక్షణతో ఉన్నారని.. అధ్యాపక బృం దం చాలా అద్భుతంగా క్రమ శిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను, నాణ్యమైన పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని పిల్లలకు అందిస్తున్నారని అభినందించారు.. అనంతరం స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిరా మరియు విద్యార్థినులతో కలిసి నేలపై కూర్చుని విద్యార్థినులతో ముఖాముఖి కలిసి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం చేసారు.

వ్యూహాత్మక నిర్ణయమే ఢిల్లీ సీఎంగా అతీషి

అభినందనలు తెలిపిన నల్లమోతు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 17:
ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతీషీ నియామకం హర్షించదగ్గ పరిణామమని ఆమ్ఆద్మీపార్టీ తెలంగాణా కోర్ కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమలరావు అన్నారు. మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ముఖ్యమంత్రిగా ఆమె నియామకాన్ని అభినందించారు. ప్రస్తుత పరిస్థితులలో బిజెపి ఆమ్ ఆద్మీ పార్టీపై చేస్తున్న కుట్రలను భగ్నం చేసేందుకే వ్యూహాత్మకంగా ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. సరైన సమయంలో ఢిల్లీ ముఖ్యమంత్రిగా కేజీ వాల్ ఆ పదవిలో లేని లోటును భర్తీ చేసేందుకే ఆమెను తమ పార్టీ నియమించిందని అన్నారు. విద్యారంగాన్ని సమూలంగా మార్చు చేసి డిల్లీ నుంచి అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దడంలో కేజ్రీవాల్, మనీష్ సిసోడియాతో పాటు అతీషి కృషి ఇమిడి ఉందని ఆయన తెలిపారు. గత రెండేళ్ళుగా బిజేపి కుట్ర పూరితంగా అక్రమ కేసులుపెట్టి ఆమ్ఆద్మీపార్టీ అగ్రనాయకులను జైళ్ళలోపెట్టి ఆఫ్ ఆత్మస్థైర్యం దెబ్బతీయాలని చూసినప్పుడు, అతీషి చూపిన తెగువ , పోరాట పటిమ కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపిందని అన్నారు . బిజేపి కుట్రలను డిల్లీలో బద్దలు కొట్టిన వీరవనితగా ఆమెను ఆయన అబినందించారు. ఆమెకు ఖమ్మం జిల్లాతో ఉన్న అనుబంధం గుర్తుచేస్తూ 2019లో ఆమ్ఆద్మీపార్టీ జిల్లాలో చేపట్టిన మద్యం వ్యతిరేక ఉద్యమం పోస్టర్లను అతీషి ప్రారంబించి, నాటి కార్యక్రమంకు అభినందనలు తెలిపినట్లు ఆయన వెల్లడించారు. డిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ బిజేపి కుట్రలను బద్దలు కొట్టెందుకే,చట్ట సంరక్షణకే కేజ్రీవాల్ రాజీనామా నిర్ణయం తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. డిల్లీ, హర్యానా, జమ్ముకాశ్మీర్ ఎన్నికల్లో ఆమ్ఆద్మీపార్టీ సత్తాఎందో చూపుతుందన్నారు. అతీషీ డిల్లీలో సామాన్యుల పాలనకు సింబల్ గా నిలువనున్నట్లు ఆయన పేర్కొన్నారు. డిల్లీముఖ్యమంత్రిగా ఎన్నికైన అతీషీకు అభినందనలు తెలిపారు. ఢిల్లీ ప్రజల మద్దతుతో సమర్థవంతమైన పాలన అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.

నరేంద్ర మోడీ రక్ష దేశానికి శ్రీరక్ష

ప్రధాని మోడీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్17:
ప్రధానమంత్రి నరేంద్రమోదీ 74వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సేవా పక్షోత్సవాలు" కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా యువమోర్చా జిల్లా శాఖ అధ్యక్షులు అనంతు ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాల యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి పలువురు యువ కులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా జిల్లా పార్టీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవ భారత నిర్మాత. స్వామి వివేకానంద వారసులు ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా జిల్లాలో తల సేమియా వ్యాధిగ్రస్తులకు బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదానం చేయడం చాలా సంతో షకరమైన విషయమని అన్నారు. సంక్షేమ పథకాలను (సబ్కా సాత్,సబ్కా వికాస్. సబ్కా విశ్వాస్ ,సబ్కా ప్రయాస్) సిద్ధాం తంతో చిట్ట చివరన ఉన్నటువంటి పేదవాళ్లకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం నరేంద్ర మోడీ కృషి అన్నారు. బి.జే.వై.ఎం. జిల్లా అధ్యక్షులు అనంతు ఉపేందర్ గౌడ్ మాట్లా డుతూ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఏర్పడిన తర్వాత దేశ ప్రజల అవసరాల మేరకు అనేక బిల్లులను ప్రవేశపెట్టిన ఏకైక ప్రధాని మన నరేంద్ర మోడీ కావడం ఆయన జన్మదినం జిల్లా పార్టీ కార్యాలయం జరుపుకోవడం చాలా సంతోషకరమైన విష యం అని అన్నారు. రక్తదాన శిబిరానికి సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణకి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యక్ష ధన్యవాదాలు తెలిపారు.ఈ రక్తదాన శిబిరంలో బీజేపీ రాష్ట్ర నాయకులు సాగర్, మంద సరస్వతి, జి.శ్యామ్ రాథోడ్, అల్లిక అంజయ్య, బోయినపల్లి చంద్రశేఖర్, నెల్లూరు కోటేశ్వరరావు, యార్లగడ్డ రాఘవేంద్రరావు, రవి రాథోడ్, మోహన్ రాథోడ్, రవితేజ,డి. కొండ శ్యామ్ శ్రీకాంత్ కోటేశ్వరరావు బోయినపల్లి ప్రభాకర్, వెంకటేష్, దాస్, బాణ్య నాయక్, మధు తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు

పిండిప్రోలు గ్రామం లో ఘనంగా గణేష్ శోభాయాత్ర

తిరుమలాయపాలెం/సెప్టెంబర్ 17/నీలగిరి వార్త:
వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో అంగరంగ వైభవంగా తొమ్మిది రోజులు ఎంతో భక్తి శ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించి కుంకుమ పూజలు దీపాల అలంకరణ అన్నదానాలు నిర్వ హించి నవరాత్రులు మండపాల వద్ద మహిళలు చిన్నారులు ఆటపాటలతో కన్నుల పండగ సాగిన గణేష్ ఉత్సవాలు నవరాత్రులు ముగియటంతో మంగళ వారం గణనాథులను గంగమ్మ ఒడికి చేర్చారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో ఘనం గా గణేష్ శోభాయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ దీవెనలతో ప్రజలంతా సుఖశాంతులతో సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలను పిండిప్రోలు గ్రామంలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. శోభాయాత్రలో గ్రామంలో డీజే పాటలతో యువకుల ఆటపాటలతో గ్రామంలో సందడి నెలకొంది. శ్రీ సాయి గణేష్ యూత్ నిర్వాహకులు గోకినపల్లి మహేష్ , గోపి,గోకినపల్లి శిరీష జాల గణేష్ జాల సురేష్ ఆనుగంటి మహేష్ కన్నోజు దివ్య ఎర్రబోతుల సాయి షేక్ నాగుల్ మీరా శ్రీ సాయి గణేష్ వినాయక మండపం వద్ద ఏర్పాటుచేసిన లడ్డూను మండల యువజన కాంగ్రెస్ నాయకులు దూదిమెట్ల వెంకట్ 9216 రూపాయలకు లడ్డు పాటలో కైవాసం చేసుకున్నాడు.

శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో లడ్డు వేలం పాట దక్కించుకున్న భక్తులు

లడ్డును అందజేసి శాలువాతో సన్మానించిన ఆలయ కమిటీ

అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి

దేవరకొండ నీలగిరి వార్త

నవరాత్రులు అయ్యప్ప స్వామి దేవాలయంలో వేద పండితులచే నవరాత్రులు పూజలందుకున్న స్వామి వారికి ఇష్టమైన లడ్డు వేలంపాట నిర్వహించారు ఈ సందర్భంగా వినాయకుని చేతిలోనే ఉన్న లడ్డు ప్రసాదం 58 వేల 516 రూపాయలకు మూడవ డీకే నాయక్ గౌతమి దంపతులు దక్కించుకున్నారు 9 రోజులు పూజలు నిర్వహించిన కలశానికి 42,516 రూపాయలకు గాను దేశ నరేష్ స్వప్న గార్లు దక్కించుకున్నారని ఆలయ అధ్యక్షులు పెండెం కార్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పరమ పవిత్రమైనటువంటి లడ్డును దక్కించుకున్న వారి కుటుంబాలలో అష్టైశ్వర్యాలు ధనధాన్యాలు సుఖశాంతులు కలగాలని వంశాభి గోత్ర అభివృద్ధి వ్యాపార వృద్ధి కొనసాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు అయ్యప్ప స్వామి వారికి కటాక్షాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి ప్రధాన కార్యదర్శి సోమ నరేందర్, కమిటీ సభ్యులు నీల రవికుమార్, జైపాల్ రెడ్డి, ప్రణీత్, సత్యనారాయణ,మేనేజర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

విశ్వానికి గురువులు విశ్వబ్రాహ్మణులు

33వ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం వార్షికోత్సవం

తెల్లవారుజామున స్వామివారికి అభిషేకం

విశ్వకర్మ పూజలు దంపతులచే యజ్ఞం

దేవరకొండ నీలగిరి వార్త

దంపతులచే మహా యజ్ఞం దేవరకొండ పట్టణంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం 33 వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. దేవాలయంలో విశ్వకర్మ పూజ నిర్వహించి యజ్ఞాన్ని దంపతులచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం తెల్లవారుజామున సుప్రభాత సేవ నిర్వహించి జాతీయ పతాకాన్ని ఎగురవేసి గాయత్రీ విశ్వకర్మ మహా యజ్ఞాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు చేకూరి పూర్ణాచార్యులు శిష్య బృందంతో యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ గౌరవాధ్యక్షులు చేపూరి జగన్ అధ్యక్షులు సొల్లేటి భాస్కరాచారి ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు శ్రీనివాస్ చారి కోశాధికారి మహేశ్వరం వేణుగోపాలచార్యులు మాట్లాడుతూ విశ్వానికే గురువులైన విశ్వబ్రాహ్మణుల జాతిలో జన్మించినందుకు గర్వంగా ఉందని ఉందని తెలిపారు .మహా పురుషుడైన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానాన్ని ఎప్పుడో చెప్పారని వారు తెలిపారు. విశ్వకర్మ దేవతలనే సృష్టించాడని దేవతలకు ముందు ఉద్భవించిన వాడు విశ్వకర్మ ని తెలిపారు. వేదాలకు పురాణాలకు విశ్వబ్రాహ్మణులు ఆది బ్రాహ్మణులని తెలిపారు. యజ్ఞ అనంతరం ఐదు కలశాలకు వేలంపాట నిర్వహించి భక్తులకు అందించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ హాజరుకాగా వారిని శాలువతో ఘనంగా సన్మానించారు.సాయంకాలం శ్రీ విశ్వకర్మ చిత్రపటంతో దేవాల నుండి పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు ప్రచార కార్యదర్శులు సహకార దర్శులు భజన బృందం ఉత్సవ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలి

నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్ 17:

సమాజంలో మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగిఉండాలని గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దామెరలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్నిఅన్న ప్రసాద దాతలు ప్రారంభించారు అనంతరం మండల మహేష్ యాదవ్ లడ్డు వేలంపాట 40,116/- లు దక్కించుకొని గణనాదూనికి ప్రత్యేక పూజలు చేశారు. వీధులలోగణేష్ శోభయాత్ర డీజె ఆట పాటలతో అంగరంగ వైభవంగా నిమజ్జనానికి బయలుదేరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోలగొని శ్రీనివాస్, గురుస్వామి టీఎన్ చారికడారి పెద్దులు గాదగొని వెంకటేష్, తల్లోజు ప్రవీణ్ చారి భూతరాజు నాగార్జున, వట్టిపల్లి బ్రదర్స్ దామెర సహదేవ్ పానగంటి మహేష్ జి.అంజి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

జనరల్ ఆసుపత్రికి మంచి పేరు తీసుకుని రావాలి

రోగులతో మార్యాదగా మాట్లాడాలి... మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసిన సూపరెండెంట్ డాక్టర్ రాజ్యలక్ష్మి

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజ్యలక్ష్మి అన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జనరల్ ఆసుపత్రి నందు ఆమె జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ స్టాఫ్, సెక్యూరిటీ ఇతర సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ హింసకు తావులేకుండా పనిచేయాలని, మహిళారోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. నేటి యువత ఆల్కహాల్, డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్నారని, వారికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న రిహాబిలిటేషన్ సెంటర్ లలో మంచి కౌన్సిలింగ్ ఇవ్వాలని అన్నారు. జనరల్ ఆసుపత్రి నందు సిబ్బంది కొరత లేదని, అవుట్ సోర్సింగ్ శానిటరీ సక్రమంగా పనిచేసి ఆసుపత్రిని పరిశుభ్రంగా వుంచాలని అన్నారు. వైద్యం కోసం వచ్చే రోగులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా మాట్లాడాలని మెరుగైన సేవలు అందించాలని అన్నారు. సిబ్బంది ఆసుపత్రి కి మూలస్థంభాలని, వారు సక్రమంగా పనిచేస్తేనే ఆసుపత్రి కి మంచి పేరు వస్తుందని అన్నారు. ఆసుపత్రి నిర్వహణ లో రెసిడెంట్ డాక్టర్ లు ముఖ్య పాత్ర పోషించాలని, వారికి గవర్నర్ కు వున్న అధికారాలు వున్నాయని అన్నారు. ప్రతి వార్డులో కూడ అక్కడి సిబ్బంది భాద్యత తీసుకుని పనిచేస్తే ఎటువంటి ఫిర్యాదులు రావని అన్నారు. ఆసుపత్రి కి గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేదలు వస్తారని వారికి మంచి చికిత్స ఇవ్వడం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతా పనిచేయాలని, ప్రతి ఒక్కరూ తమ హక్కులతో పాటుగా విధి నిర్వహణ పట్ల కూడ శ్రద్ద వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ హెచ్ వొడి డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ రామకృష్ణ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ ప్రశాంతి ఆర్ ఎమ్, డాక్టర్ రమేష్ ఆప్తమాలజిస్ట్, డాక్టర్ గురురాజ్ జనరల్ మెడిసిన్, డాక్టర్ యశ్వంత్ డెంటల్ సర్జన్, డాక్టర్ జనార్దన్ ఆర్ ఎమ్ వొ, డాక్టర్ హరికుమార్ ఎవొ, నర్సింగ్ స్టాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

కళాకారులను విద్యార్థులను అభినందించిన చిలుకూరి కేశవాచారి

చిలుకూరి గోపమ్మ మెమోరియల్ ఆధ్వర్యంలో కళాకారులకు విద్యార్థులకు సన్మానం

పది సంవత్సరాలుగా కళాకారులను ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న చిలుకూరి కేశవాచారి

తన తల్లి కృషి తన జీవితాంతం మర్చిపోలేను

తల్లి బోధన తోనే సేవా కార్యక్రమాలు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన చిలుకూరి కేశవాచారి వృత్తిరీత్యా స్వర్ణకారుడు చేసేది స్వర్ణకార వృత్తి అయినా ప్రవృత్తి మాత్రం కవితలు రాయడం, కవితా పుస్తకాలను ఆవిష్కరించడం తోపాటు కళాకారులను కవులను ప్రతిభ కలిగిన విద్యార్థులను 10 సంవత్సరాలుగా ప్రోత్సహిస్తూ ప్రోత్సాహక బహుమతులతో పాటు శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేస్తున్నారు. మంగళవారం స్థానిక పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో 33వ వార్షిక మహోత్సవంలో భాగంగా నలుగురి కళాకారులకు 5 మంది విద్యార్థులకు శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయకురాలుగా రాణిస్తున్న శ్రీరామదాసు స్వరూప, పురోహితంలో రాణిస్తున్న మాల్లోజు ముఖేష్, ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు పొందిన శ్రీరామదాసు జ్యోతి, చిత్రకారిణిగా రాణిస్తున్న కర్నికంటి సిరి, మంచి ప్రతిభ కనబరిచిన మేడిపల్లి పవన్, తో పాటు విద్యార్థులైన కూరెళ్ల హాసిని, గుంటోజు సాయి స్వరూప్, కొండోజు సంతు భార్గవి బొడ్డు పల్లి అన్వేష్‌లను ఆశీర్వదిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవాధ్యక్షులు చేపూరి జగన్, అధ్యక్షులు చొల్లేటి భాస్కరాచారి, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు శ్రీనివాస చారి, చేపూరి భీష్మాచారి, పాల్గొన్నారు.

శ్రీ ఆంజనేయ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో లడ్డు కలశం వేలం పాట

వేలంపాటలో లడ్డూ కలశం దక్కించుకున్న దంపతులు

మొదటి లడ్డు 63,200 దక్కించుకున్న దాత ముసిని వెంకటేశ్వర్లు అరుణ

రెండవ లడ్డు నారని వెంకటేశ్వర్లు రామేశ్వరి 35,000

కలశం దక్కించుకున్న ముసిని రమేష్ స్రవంతి 15,300

ఘన సన్మానం చేసిన ఆలయ కమిటీ

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ ఆంజనేయ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం ఖిల్లా బజార్లో నవరాత్రులు పూజలు అందుకున్న విగ్నేశ్వరుని చేతిలోని పెద్ద లడ్డు చిన్న లడ్డు కలశాలకు సోమవారం రాత్రి వేలం పాటను కమిటీ నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి చేతిలో ఉన్న పెద్ద లడ్డు ఖిల్లా బజారుకు చెందిన ముసిని వెంకటేశ్వర్లు అరుణ, దంపతులకు 63 వేల200 వందల రూపాయలకు వేలంపాట ద్వారా దక్కించుకున్నారు. రెండవ లడ్డును నారని వెంకటేశ్వర్లు రామేశ్వరి దంపతులు 35 వేల రూపాయల కు దక్కించుకున్నారు. కలశాన్ని ముసిని రమేష్ స్రవంతి దంపతులు 15 వేల 300 వందల రూపాయలకు వేలం ద్వారా దక్కించుకున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ పాటలో దక్కించుకున్న దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తీరందాసు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఎగురవేసిన మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

భారత దేశానికి 1947 లోనే స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ మాత్రం నిజాం పాలనలోనే వుండడంతో దేశ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ హైదరాబాదు కు సైన్యాన్ని పంపి హైదరాబాదు సంస్థానాన్ని 1948 లో భారత్ లో కలిపివేశారని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. సెప్టెంబరు 17 తెలంగాణ కు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవం నిర్వహిస్తుందని ఆమె అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘము, సూర్యాపేటనందు జాతీయ జెండాను మున్సిపల్ ఛైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ జాతీయ జెండా ను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్, మాజీ శాసన సభ్యులు దోసపాటి గోపాల్, కౌన్సిలర్ ఎడ్ల గంగాభవాని, మున్సిపల్ ఇ.ఇ. కిరణ్ కుమార్, నాయకులు సవరాల సత్యనారాయణ, సుంకరి రమేష్, తపేట్ల శ్రీరాములు, ఏడుకొండలు, ఆర్వో కళ్యాణి , మున్సిపల్ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ లు రామారావు, నాగయ్య, ఎస్.మాధవి, జూనియర్ అస్సిటెంట్ లు ఎండి. గౌసుద్దీన్, ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్, ఇండ్ల మనోజ్, యాదగిరి,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్ 17:

మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు స్థానిక గాంధీజీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పోలీస్ స్టేషన్, ఎంపీడీవో, తాసిల్దార్ తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న బ్రిటిష్ వారి పాలన అంతమై దేశమంతుట స్వాతంత్ర సంబరాలు జరుపుకున్నారు. కానీ దేశం నడిబొడ్డున ఉన్న హైదరాబాదు సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయింది. హైదరాబాద్ సంస్థానం లోని తెలంగాణ, మారత్వాడ, కర్ణాటక, ప్రాంతాల్లో ఫెడల్ పాలన కొనసాగుతుంది. దొరల వెట్టి చాకిరిలో ప్రజానీకం మగ్గిపోతూ మరోవైపు నిజాం అండతో రజాకార్లు చెలరేగిపోయారు. రాజరిక పాలన నుండి తెలంగాణ సమాజం ప్రజాస్వామ్య పరిపాలన దశకు చేరిన పరివర్తన రోజని అన్నారు. సెప్టెంబర్ 17న నిజాం నవాబు లొంగుపాతున్నట్లు ప్రకటన చేశారు. అందుకే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవంగా పాటిస్తారని విద్యార్థులకు తెలిపారు. ప్రాంతం స్వాతంత్రం భారతదేశంలో విలీనమైన రోజన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో మేరి స్వర్ణకుమారి, ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు, ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, పాఠశాల డైరెక్టర్ కర్నాటి నాగరాజు, తాసిల్దార్ జి.దేవా సింగ్, స్థానిక అధికారులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణా యూత్ గణేశుని శోభయాత్ర

90,000 రూపాయలకు లడ్డు దక్కించుకున్న జడ అరుణ్ కుమార్

నీలగిరి వార్త నల్గొండ జిల్లా ప్రతినిధి శంకర్

వేములపల్లి మండల కేంద్రంలోని శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శోభయాత్ర నిర్వహించారు లడ్డు వేలం పాటలో 90 వేల రూపాయలకు లడ్డు దక్కించుకున్న జడ అరుణ్ కుమార్ యాదవ్ వరుసగా మూడోసారి లడ్డు దక్కించుకున్నారు కోలాటం బృందం, లక్ష్మీ నరసింహ స్వామి ఆంజనేయ స్వామి వినాయక స్వామి శివుడు కనకదుర్గమ్మ అమ్మవారు వేషధారణలతో అంగరంగ వైభవంగా గణేశుని శోభయాత్ర జరిగింది . ఈ సందర్భంగా శ్రీకృష్ణ యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ వేములపల్లి ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో పాడిపంటలు మంచిగా పండి గ్రామం కుటుంబాల్లో సంతోషాలతో వెలుగులు నింపాలని గణనాధుని వేడుకున్నారు అదేవిధంగా శ్రీకృష్ణాయతి కమిటీ సభ్యులకి కమిటీ సభ్యులకి సహకరించినటువంటి దాతలకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు అలాగే ప్రతి సంవత్సరం ఇదే విధంగా సహకరించి గణేష్ నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని తెలియజేశారు.

మద్యం షాపులు నిర్వహిస్తే సంవత్సరం బైండోవర్ రూ.ఐదు లక్షలు జరిమానా

నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్,17:

మండలంలోని తిరుమలగిరి, దామెర, నేమిళ్లగూడెం, ముష్టిపల్లి, మెల్లవాయి గ్రామ ప్రజలు అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వక్తులను మంగళవారం నాంపల్లి ఎస్ఐ స్థానిక తహసీల్దార్ కార్యాల యం నందు ప్రవేశ పెట్టారు. తాసిల్దార్ దేవా సింగ్ ,ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్ముందు ఎలాంటి మద్యం, నాటు సారా మరియు ఇతర నిషేధిత వస్తువులు వారి యొక్క షాప్ లలో అమ్మకూడదని ఒకవేళ అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని, ఒక సంవత్సరం పాటు బైండోవర్ ,ఒక్కరికీ రూ. ఐదు లక్షలకు వరకూ జరిమాన విధించేలా బాండ్ పేపర్ పై సంతకాలు తీసుకొని వాగ్దానం చేయించారు.

మత సామరస్యం చాటిన ముస్లిం యువతి

వినాయకుని వద్ద లడ్డు వేలం పాటలో హిందువులకు ధీటుగా పాల్గొన్న తరుణం

రూ.22 వేలకు లడ్డును దక్కించుకున్న ముస్లిం యువతి ఇర్ఫత్

వికారాబాద్ పట్టణంలో ఆదర్శంగా నిలిచిన న్యూ గంజ్ కాలనీ వాసులు



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్: హిందువులకు ప్రథమ ఆరాధ్య దైవమైన గణనాథునికి పూజించిన లడ్డు వేలంపాటలో దక్కించుకొని మత సామరస్యం చాటింది ఇర్ఫత్ అనే యువతి. వికారాబాద్ పట్టణంలోని 25వ వార్డు, న్యూ గంజ్ లో మంగళవారం వినాయక నిమజ్జన కార్యక్రమానికి ముందు గణనాథుని వద్ద 11 రోజులుగా పూజలు అందుకున్న తొమ్మిది లడ్డూలకు వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో భక్తులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొనగా 22 వేల రూపాయలకు ఓ లడ్డును ముస్లిం యువతి ఇర్ఫత్ కైవసం చేసుకుంది. కాలనీలోని హిందువులకు ధీటుగా వేలంపాటలో మైనార్టీ యువతి ఇర్ఫత్ పాల్గొనడమే కాకుండా ఓ లడ్డూలు సైతం కైవసం చేసుకోవడం విశేషంగా మారింది. వినాయక ఉత్సవాల్లో మైనార్టీ సోదర సోదరీమణులు పాల్గొనడమే చాలా అరుదు, అందులో వేలంపాటలో హిందువులతో పోటీపడి లడ్డు ప్రసాదము కైవసం చేసుకోవడం నిజంగా అభినందించదగ్గ విషయమని పలువురు చర్చించుకోవడం తో వికారాబాద్ పట్టణంలో ఆదర్శంగా నిలిచారు న్యూ గంజ్ కాలనీ వాసులు. ఈ వేలంపాటలో భాగంగా కమలమ్మ రూ. 35,000/- కు పెద్ద లడ్డును కైవసం చేసుకోగా, రూ. 41,000/- కు కలశాన్ని కూడా దక్కించుకున్నారు. కాగా, ఇతర ఏడు లడ్డులను రూ. 25,555/- కు సి.రమేష్ కుమార్ , రూ. 21,600/- కు కే.విజయ్ కుమార్, రూ. 12000/- కు బీరెల్లి రాజు, 15,000/- కు పీ.లౌక్య, రూ. 18000/- కు పీ.దివ్యశ్రీ, రూ.15600/- కు జీ.బలలింగం, రూ.30,000 కు బీ.దుర్గమ్మ వేలంపాటలో కైవసం చేసుకున్నారు. వేలంపాట కార్యక్రమం ముగిసిన అనంతరం ఆ వినాయక మండపానికి కీలక నిర్వాహకులైన బోండాల జయచంద్ర, ఆయన తల్లి బోండాల లావణ్య ను కాలనీవాసులు సత్కరించారు.

అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియన్ వారోత్సవాలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఐసిడిఎస్ సీడీపీవో సౌందర్య ఆదేశాల మేరకు బోయినీపల్లి మండలంలో నర్సింగపూర్ లో ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ ఆధ్వర్యం లో అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలు బాలింతలకు 0-5 సంవత్సరాల పిల్లలకు10 నుండి12 సంవత్సరాల బాలికలు బ్లడ్ టెస్ట్ లు చేయడం జరిగింది అని రక్తహీనత గురించి వివరించడం జరిగింది అన్నారు నర్సింగాపూర్ అంగన్వాడి సెంటర్లలో బ్లడ్ టెస్ట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి విలాసాగర్ మెడికల్ ఆఫీసర్ అనిత హెల్త్ సూపర్వైజర్ కృప ఏఎన్ఎం సుమలత పద్మ ఆశాలు లక్ష్మి అంగన్వాడి టీచర్లు విజయ శంకరమ్మ గ్రామ కార్యదర్శి ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ గర్భవతులు బాలింతలు పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పతాక ఆవిష్కరణ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ చేశారు. తరువాత మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది 1948 సెప్టెంబర్ 17న సంస్థానాల పాలన ముగిసి భారత సమాఖ్యలో తెలంగాణ భాగమై ప్రజాస్వామిక యుగంలోకి ప్రవేశించిన ఈరోజు తెలంగాణకు స్వతంత్రం లభించినట్లు అని ఈ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో ప్రజా పాలనా దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో కళాశాల పాఠశాల సిబ్బంది సుల్తాన ప్రవీణ్ సురేష్ గోపి చోళేశ్వర్ చారి రాజు భరత్ ఉస్మాన్ రెహానా బేగం రమేష్ శంకర్ రవి దేవయ్య ప్రవీణ భర్గవి అరుణ హజార్అహ్మద్ నాగరాజు మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

జనగామ జిల్లా ఐ వి ఎఫ్ జిల్లా అధ్యక్షుడికి ఘనంగా సన్మానం

నీలగిరి వార్త:

గణపతి నవరాత్రులు ముగుస్తున్న సందర్భంగా జనగామ జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బిజ్జల నవీన్ గుప్తా దంపతులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనగామ జిల్లా ప్రముఖులు పాల్గొనడం జరిగింది.

ఎంతో మంది త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది

శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి, జాతీయ జెండా ఆవిష్కరణ గావించారు. తెలంగాణ గీతాలాపన అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ... స్వేచ్ఛ, స్వాతంత్రం మన సొంతం కావడానికి ఎంతోమంది ఈ గడ్డమీద అసమాన త్యాగాలు చేశారన్నారు. దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర సంబరాలు జరుపుకుంటుంటే, హైదరాబాద్ ప్రజలు మాత్రం స్వేచ్ఛా స్వాతంత్రానికి పోరాడుతూనే ఉన్నారని ఆయన తెలిపారు. నిజాం నిర్బంధానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు చైతన్యవంతులై సాయుధ రైతాంగ పోరాటం చేసి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయ హస్తం హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ హామీల అమలుకు గ్రామాల్లో , వార్డుల్లో సభలు ఏర్పాటు చేసి లబ్ధిదారుల నుండి 2 లక్షల 84 వేల లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి వివిధ పథకాలకు అర్హులైన వారిని గుర్తించడం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద ఇప్పటికే 1 కోటి 79 లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని పొందారని, దీని వల్ల మహిళలకు 65 కోట్ల రూపాయల ఆదా అయ్యారని తెలిపారు. అదే విధంగా 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ ను అందించే దిశగా ఇప్పటికీ 1 లక్షా 20 లబ్ధిదారులను గుర్తించి 1 కోటి 73 లక్షల రూపాయల గ్యాస్ సబ్సిడీ అందించడం జరిగిందని ఆయన తెలిపారు. మిగతా పాఠశాల పనులు పురోగతిలో ఉన్నాయి. వీటికి 17 కోట్ల 23 లక్షల రూపాయలను చెల్లించడం జరిగిందని తెలిపారు.

భారీ వర్షాల కారణంగా జిల్లాలో 337 ఇళ్ళు దెబ్బతినగా ఒక్కో ఇంటికి 16,500 చొప్పున మొత్తం 55 లక్షల 60 వేల రూపాయలను తక్షణ సహాయం కింద అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుటకు అందరి సహకారం కావాలని ఆయన ఆకాంక్షించారు.

కలెక్టరేట్ లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా సంఘం లక్ష్మి భాయ్ , కొత్తగడి సాంఘిక సంక్షేమ, సంగం లక్ష్మీబాయి, మైనార్టీ గురుకుల పాఠశాల, బండి వెనుకచర్ల గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినిల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థినిలకు సభాపతి చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. అదేవిధంగా జిల్లాలోని 278 మహిళా స్త్రీనిధి కింద సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 26 కోట్ల 76 లక్షల రూపాయలను, ప్రధానమంత్రి స్వానిధి కింద బ్యాంకు లింకేజీ కింద 15 కోట్ల రూపాయల చెక్కులను సభాపతి అందజేశారు.

తెలంగాణ ప్రజాపాల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, పరిగి , తాండూర్, చేవెళ్ల శాసనసభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తడి ,పొడి చెత్తతో కలుషితమవుతున్న మూసి నది వాగు

చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భాను ఉపేందర్ రెడ్డి

నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట

పరిశుభ్రంగా ప్రవహిస్తున్న మూసీ నది వాగును గంగ్యాడ గ్రామ పరిసర ప్రాంతాలలో వచ్చేసరికి కలుషితం చేయడం జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భానూరి ఉపేందర్ రెడ్డి , గ్రామ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ నుండి గండిపేట చెరువులో కలిసే మూసి ఉన్నది వాగును గంగ్యాడ పరిసర ప్రాంతాలలోకి వచ్చేసరికి గొల్ల గూడ గ్రామపంచాయతీ తడి చెత్త పొడి చెత్తను ఈ వాగులో వేయడం జరుగుతుందని తెలిపారు. గత కాలం నుంచి పలుమార్లు విన్నవించిన కూడా వారిలో ఎలాంటి మార్పు లేకుండా వారిష్టాను సారంగా అనుసరిస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో ఉన్న చెత్త చెదారమంతా ఈ వాగులో వేయడం ద్వారా గండిపేటలో కలిసే ఈ నీరు పూర్తిగా కలుషితమై పాడైపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రత్యేక అధికారులు ఉన్న గాని పరిసర ప్రాంతాలను పరిశీలించకపోవడం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. ఈ మూసి నది వాగు కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని తెలిపారు. గొల్లగూడ గ్రామానికి చెందిన చెత్తను డంపింగ్ యార్డ్ లో వెయ్యాలి కానీ ఈ వాగులో కుమ్మరించడం అనేది ఎంతవరకు సమంజసమని అంటున్నారు. ఒక ప్రదేశంలో కలుషితం కావడం ద్వారా గండిపేట లో ఉన్న పెద్ద మొత్తంలో నీరు కలుషితమయ్యే అవకాశం ఉంది కాబట్టి ఈ నీరు కలుషితం కాకుండా అందరం అరికట్టాలని పేర్కొన్నారు. గత కొంత కాలంగా పలుమార్లు చెప్పిన గాని ఆ గ్రామానికి డంపింగ్ యార్డ్ ఉన్న కానీ ముసినది వాగులు వేయడం సరైనది కాదని విన్నవించడం జరిగిందన్నారు.ఇప్పటికైనామండలస్థాయి అధికారులు సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని ఈ నీరుకలుషితంకాకుండాచర్యలుతీసుకోవాలని కోరారు.

గొల్లగూడ గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ వివరణ.

మూసీ నది వాగు కలుషిత విషయమై గొల్లగూడ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణను వివరణ కోరగా నేను బదిలీపై కొత్తగా వచ్చాను కాబట్టి ఈ సమస్యను రేపటిలోపు పరిష్కరిస్తానని తెలిపారు. గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, గ్రామ పెద్దలతో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యే విధంగా చూస్తానని తెలిపారు. వర్షాలు పడినందున డంపింగ్ యార్డ్ దగ్గరికి వెళ్లడానికి అవకాశం లేకపోవడంతో ఇక్కడ వేయడం జరిగిందని సమాధానం ఇచ్చారు.

1241 రోజులుగా కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1241 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున లక్ష్మీగణపతి కాంప్లెక్స్ ముందు, రాజన్న మరియూ భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు భక్తులకు మరియూ అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వర రావు ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివుడు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర రామడుగు శిరీష సాయిచంద్ర రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందే వారు ట్రస్టు సభ్యులను ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ ప్రతాప నటరాజు పొలాస రాజేందర్ చల్లా సత్తయ్య పసూల శ్రీనివాస్ గొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట్ గ్రామపంచాయతీ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పత్రావిష్కరణ చేయడం జరిగింది స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో చారి జెండా ఆవిష్కరణ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ మరియు పంచాయతీ సెక్రెటరీ కార్తీక్ సత్యనారాయణ గోపాల్పేట్ పంచాయతీ సెక్రెటరీ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లాలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు మహమ్మద్ షబ్బీర్ ల ఆదేశాల మేరకు జాతీయ జెండా డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. తదనంతరం అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనే శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కారంగుల అశోక్ రెడ్డి, సీనియర్ కార్యకర్త బొట్టు శ్రీనివాస్, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు చాట్ల రాజేశ్వర్, పాత శివకృష్ణమూర్తి, కన్నయ్య, పాక రవి ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు కైలాస్ లక్ష్మణరావు, జొన్నల నర్సింలు, సారంపల్లి రవి, సత్యం, లక్క పతిని గంగాధర్, చింతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనాన్ని పర్యవేక్షించిన ఎస్సై మహేష్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో ఈరోజు వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ దగ్గరుండి పర్యవేక్షించడం జరిగింది. పర్యవేక్షణలో భాగంగా ప్రతి గణేష్ మండలి దగ్గరికి వెళ్లి పర్యవేక్షించడం జరిగింది.

విశ్వకర్మ జయంతి మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

విశ్వకర్మ జయంతిని పునస్కరించుకొని వేములవాడ పట్టణం భగవంతరావునగర్ లో పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ విశ్వకర్మ జయంతి మహోత్సవంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు సందర్భంగా విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ విశ్వకర్మ సంఘ సభ్యులు రూరల్ విశ్వకర్మ సభ్యులు ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రజా పాలన దినోత్సవం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా యజ్ఞ మహోత్సవం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జై విశ్వకర్మ జై జై విశ్వకర్మ మంగళవారం సువర్ణ కళాకారుల యువజన సంఘం తరఫున విశ్వకర్మ భగవాన్ని యజ్ఞ మహోత్సవం జరుపుకోవడం జరిగినది. పూజ ఘనంగా జరపడం జరిగినది. అందరు సభ్యులు వచ్చి తీర్థప్రసాదాలు తీసుకోవడం జరిగినది. ఇందులో అధ్యక్షులు పిరుకోజి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అమ్ముల సూర్య మోహన్ చారి, ఉపాధ్యక్షులు ఇంటికాడల గోపిచారి, సహాయ కార్యదర్శి గట్టు గారి సత్యనారాయణ చారి, కోశాధికారి గవలపల్లి భాస్కర్ చారి మరియు సంఘ గౌరవ అధ్యక్షులు దాసోజు బొట్టు శ్రీనివాస్ చారి మరియు సంఘ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగినది. జై విశ్వకర్మ జై జై విశ్వకర్మ.

గణేష్ లడ్డూ వేలం పాటలో 1,84000 లకు దక్కించుకున్న సునీల్ చౌదరి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త, రంగారెడ్డి జిల్లా బ్యూరో

మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రజా య్ సిటీ అపార్ట్మెంట్ లో గణేష్ లడ్డూ వేలం పాటలో బిజినెస్ మ్యాన్ సునీల్ చౌదరి 1,84000 లకు సొంతం చేసుకున్నారు ఈ లడ్డూ వేలం పాటలో దేవాలయ కమిటీ ప్రెసిడెంట్ శివ నాగ మ ణి నాయుడు, జనరల్ సెక్రటరీ జి, సుబ్బారావు ప్రజా పతి, వైస్ ప్రెసిడెంట్ అరుణ గౌడ్, ప్రజా సిటీ సెంట్రల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోలి శ్రీనివాస్ నాయుడు, వైస్ ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రామకృష్ణ, క్యాషియర్ సీతా రామయ్య, కమిటీ మెంబెర్స్ భార్గవి, కామేశ్వరి,కమల, రాజేశ్వరి, పద్మిణి, ప్రమోదిని రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో కుక్కల జనన నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పశుసంవర్ధక శాఖ అధికారులతో కుక్కల జనన నియంత్రణపై చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా సమీకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో కుక్క కాటుతో ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారని, కుక్కల బెడదతో ప్రజలు ఎంతగానో భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. కుక్కల ఉత్పత్తిని తగ్గించే దిశగా జిల్లాలో జంతు జన నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేసి కుక్కలకు సంతానోత్పత్తి జరగకుండా ఆపరేషన్ నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఆపరేషన్లకు సంబంధించి టేబుల్స్, లైట్లు సమకూర్చుకోవడంతోపాటు ఆపరేషన్ థియేటర్లో ఏసి ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాల పెద్ద మొత్తంలో కుక్కలను పట్టుకొని జంతు జనన నియంత్రణ కేంద్రాలకు తరలించాలని ఆయన తెలిపారు. రెండు రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేసి సెప్టెంబర్ 20 తేదీ నుండి సంతానోత్పత్తి నిరోధక శస్త్ర చికిత్సలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఆపరేషన్లకు కావలసిన పరికరాలను, ఇంజక్షన్లు, మందులను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. జూమ్ మీటింగ్ లో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డివిహెచ్ఓ సదానందం, తాండూర్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ లు ఉన్నారు.

17న ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు

ప్రధానోపాధ్యాయులు గౌరవం గోపాల్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

బొమ్రాస్ పేట మండల పరిధిలోని టేకుల గడ్డ తండా పాఠశాలలో గ్రామ పంచాయతీలో జాతీయ పతాక ఆవిష్కరించిన ప్రధానోపాధ్యాయులు గౌరారం గోపాల్, గ్రామ పాలనధికారి శ్రీనివాస్స్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందిన రోజు నేటి సెప్టెంబర్ 17 నిజాం ప్రభుత్వంలో హైదారాబాద్ సంస్థానంలో (తెలంగాణ) గ్రామ గ్రామాన నిజాం,నైజాం లకు తొత్తులుగా పనిచేసిన దొరలు, జమీందారులు భూస్వాములు తెలంగాణ ప్రజలకు పెట్టిన చిత్ర హింసలు,అనేకం వేసిన పన్నుల విధానం చాలా ఘోరంగా ఉండేవి.ఎదురు మాట్లాడితే శిక్షించే పరిస్థితి వారి పాలనలో పేద ప్రజలు పండించిన పంటలను పిడించుకొని తిన్న దొరలు భూస్వాములు తెలంగాణ సంపద దోచుకు తిన్నారు.సెప్టెంబర్ 17 తెలంగాణ భారత దేశంలో విలీనం అయిన రోజు స్వేచ్ఛ నిరంకుశ పాలన, అస్తమించిన ,స్వాతంత్ర్యం లభించిన రోజు అని తెలియజేశారు.ఈ సందర్భంగా నిజాం నైజాం ప్రభువుల పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు వదిలిన అమరులు కొమురం భీమ్ చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట వీరులకు నివాళులు తెలియజేస్తూ జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో అనిల్, రమేష్, రుక్కీ బాయ్ దేశనాయక్ దీపానాయక్ సఫాయి కార్మికులు సేవ్య నాయక్ టీచర్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శుభ్రమైన ఇల్లు పరిశుభ్రమైన పరిసరాలు ఇదే స్వచ్ఛమైన మన భారతదేశం

చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొని సిబ్బందికి,ప్రజలకు ఎలా అవగాహన కల్పించాలో తెలిపారు. ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామాలే పట్టణాలు లక్ష్యంగా 'స్వచ్ఛతా హీ సేవ 2024' కార్యక్రమాన్ని తెలుగు రాష్ట్రాల్లో నిర్వహిస్తున్నారు. ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకూ ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. 'స్వభావ్ స్వచ్ఛత – సంస్కార్ స్వచ్ఛత' నినాదంతో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణతోనే స్వచ్ఛ గ్రామాలుగా రూపుదిద్దుకుంటాయన్న మహాత్మా గాంధీ నినాదంతో దీన్ని చేపడుతున్నారు. మహాత్ముని జయంతి వేడుకల సందర్భంగా ప్రతి కార్యాలయంలో స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభించి పదేళ్లు పూర్తైన సందర్భంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్ దివస్‌ను చేస్తున్నారు.

రాష్ట్రంలో 15 రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారని అన్నారు. స్వచ్ఛత ర్యాంకింగ్ లో మన పట్టణం ముందు దశలో ఉండే విధంగా సిబ్బంది కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా తడి పొడి చెత్తను వేరు చేసే విధంగా చెత్త నుంచి ప్లాస్టిక్ గాజు ఇతర వస్తువులను ఇలా వేరు చేయాలని మరియు తడి చెత్త వ్యర్థాలను సేంద్రీయ ఎరువుగా ఇలా మార్చాలని అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని అన్నారు. అక్టోబర్ 2 న ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేధించేలా ప్రత్యేక తీర్మానాలు చేసే విధంగా కృషి చేయాలని అన్నారు స్వచ్ఛత ప్రాధాన్య పై విద్యాలయాల్లో విద్యార్థులకు పారిశుధ్యం పై అవగాహన కల్పించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.

ప్రజల చరిత్రకు మతం రంగు పూస్తే మాసిపోదు

ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎంసిపిఐ(యు)ఆధ్వర్యంలో 17/9/2024 నాడు ఆల్విన్ క్రాస్ రోడ్డు నుంచి మియాపూర్ క్రాస్ రోడ్డు అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ విగ్రహం వరకు ర్యాలీ జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన మహత్తరమైన ప్రపంచం గర్వించదగ్గ పోరాటం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని అన్నారు. నాటి హైదరాబాద్ స్టేట్ నిజాం సర్కార్ ఆగడాలను ఎండగడుతూ గ్రామాలలోని పటేల్ పట్వారి జాగిర్దార్ జమీందారులకు వ్యతిరేకంగా ఒడిసెలు చేతబట్టి ప్రజలు తిరుగుబాటు పోరాటాన్ని చేశారని ఈ పోరాటానికి నాటి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం భీమిరెడ్డి నరసింహారెడ్డి మద్ది కాయల ఓంకార్ లక్ష్మక్క రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి ఆరుట్ల కమలమ్మ మల్లు స్వరాజ్యం లాంటి యోధులు పోరాడారని తెలియజేశారు. వెట్టి చాకిరి విముక్తి కోసం నాటి నిజాం పాలనకు గోరి కట్టడానికి కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రజా తిరుగుబాటుతో భూస్వాముల భూములను 10 లక్షల ఎకరాలను ప్రజల పంపిణీ చేయబడ్డదని 3000 గ్రామాలు గ్రామ స్వరాజ్యాలుగా పరిపాలన చేయబడ్డాయని ఈ మహాతర పోరాటంలో 4,000 మంది అమరులు వీరమరణం పొందాలని గుర్తు చేశారు.

ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు పల్లె మురళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ కార్యదర్శివర్గ సభ్యులు కుంభం సుకన్య,తాండ్ర కళావతి కమిటీ సభ్యులు అంగడి పుష్ప,కర్ర దానయ్య బి విమల మియాపూర్ డివిజన్ కమిటీ సభ్యులు జి శివాని వి అనిత, బుసాని రవి,ఎన్ నాగభూషణం,శంకర్, మరియు డి శ్రీనివాసులు,చైతన్య,అమీనా,టి నర్సింగ్, శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్

తెలంగాణ తల్లిని, ప్రజలను కాంగ్రెస్ పార్టీ అవమానించింది

ప్రజా పాలన అంటే ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకపోవడమా..?

రేవంత్ రెడ్డిది నియంత పాలన.. కేసీఆర్ అభివృద్ధి చేస్తే దాన్ని నాశనం చేస్తుండు

సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై ఆగ్రహం

కేటీఆర్ ఇచ్చిన పిలుపులో భాగంగా..

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించిన భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించాల్సిన చోట కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయకుండా ఆలస్యం చేసి విద్యార్థుల బలిదానాలను తీసుకున్న కాంగ్రెస్ పార్టీని చరిత్ర మరవదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే ప్రజలకు కష్టాలు మొదలయ్యాయన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాబీ షేకాలు చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం తెలంగాణ భవన్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను నెంబర్ గా అభివృద్ధి చేస్తే.. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు దివాళ తీయించేలా పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణకు మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేస్తూ వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మరోసారి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయకుండా రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడమేంటని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు మీద ఉన్న శ్రద్ధ తెలంగాణ ప్రజల మీద లేదని ధ్వజమెత్తారు. ఢిల్లీకి గులాంలు చేస్తూ తెలంగాణ ప్రజలను అవమానిస్తున్నారన్నారు. ప్రజా పాలన అంటే ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకపోవడమేనని కాంగ్రెస్ పార్టీ కొత్త అర్థాన్ని చెబుతుందని విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ తో పాటు శేరిలింగంపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ మారబోయిన రవి యాదవ్ నర్సింహా రెడ్డి సాయి చందర్ శ్రీకాంత్ యాదవ్ మల్లేష్ గౌడ్ శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ ఎస్ ఆర్ రామచంద్ర మనోహర్ అపార్ట్‌మెంట్ లడ్డు రూ.11లక్షల 85 వేలు

స్వామి వస్త్రాలు రూ.3 లక్షల 57 వేలు,

స్వామి హుండి,నోట్లు రూ.2లక్షల 16వేలు,

స్వామి కలశం రూ.5లక్షల 21వెయ్యి

ఎల్బీనగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 17):

వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా గణనాథుడు పదకొండు రోజుల పాటు విశేషంగా పూజలు అందుకొని మంగళవారం గంగమ్మ చెంతకు చేరుకున్నాడు. ఈ సందర్భంగా గణేష్ లడ్డు కు ఎంతో ప్రాధాన్యత, విశిష్టత ఉందో ఏటేటా జరిగే వేలం పాటలో భక్తులు పాల్గొన్నట్లు వింటూనే ఉంటాం,అదే తరహాలో ఈ ఏడాది గణేష్ ఉత్సవాలలో ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధి హస్తినాపురం హెచ్ ఎస్ ఆర్ రామ చంద్ర మనోహర్ అపార్ట్‌మెంట్‌లో అసోసియేషన్ గణేష్ ఉత్సవ లడ్డు వేలం పాట మంగళవారం పోటా పోటీగా సాగింది. లడ్డు ను చివరకు అపార్ట్‌మెంట్ వాసులు బిందు రాజవర్ధన్ రెడ్డి యాసిని దంపతులు వేలంపాటలో రూ. 11లక్షల 85 వేలు, అలాగే స్వామి వస్త్రాలు రవికుమార్ దంపతులు రూ.3 లక్షల 57 వేలు,మరియు స్వామి హుండి నోట్లు సిహెచ్ పాండు రూ.2 లక్షల16 వేలు,స్వామి కలశం రూ.5లక్షల 21వెయ్యి లకు వీరు సొంతం చేసుకున్నారు. అనంతరం ఈ దంపతులు వారు తమ కుటుంబ సభ్యులతో కలిసి గణేష్ ఉత్సవాలలో పాల్గొన్ని ,అనంతరం ఉత్సవ కమిటీ ప్రతినిధుల చేతుల మీదుగా లడ్డు,స్వామి వస్త్రాలు,హుండి, నోట్లు,స్వామి కలశంలను అందుకున్నారు. వారిని ఉత్సవ కమిటీ వారు,అపార్ట్‌మెంట్ వాసులు అభినందించారు.

రజాకారుల పాలన అంతమై తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ వాయులు అయ్యారు

కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేశ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో

నాటి హోమ్ మినిస్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ దృఢచిత్తంతోనే రజాకార్ల పాలన అంతమై తెలంగాణ ప్రజలు స్వేచ్ఛావాయులు పీల్చుకోగలిగారని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, అన్నారు. తెలంగాణ విలీన దినం సందర్భంగా మంగళవారం మూసాపేట మున్సిపల్ కార్యాలయం వద్ద ఆయన జాతీయ జెండాని ఎగరవేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా తెలంగాణ విలీన దినోత్సవాన్నిహైదరాబాద్ విలీన దినం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన దినోత్సవం జరుపుకోవడం ఆనందదాయకం ప్రతి సంవత్సరం నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి , బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు , తూమ సంతోష్ , ప్రకాష్ ,శివ చౌదరి, బచ్చుమల్లి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలందరికీ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు

జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి, ఐపీఎస్

నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఈ రోజు జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయం పైన జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎస్పీ జిల్లా ప్రజలందరికీ, పోలీస్ సిబ్బందికీ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేయండి జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు. రవీందర్ రెడ్డి , వికారాబాద్ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి , ఏ ఆర్ డి ఎస్ పి వీరేష్ , ఏవో. జోతిర్మనీ , డి ఎస్ బి, ఇన్స్పెక్టర్ డివిపి రాజు , డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ ఆంజనేయులు ఆర్ ఐ లు అంజాత్ పాషా, డేవిడ్ ,జిల్లా పోలీస్ ప్రసిడెంట్ అశోక్ , ఎస్సై లు, ఆర్ఎస్ ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

జాతీయ జెండా ఆవిష్కరించిన తాసిల్దార్ జయరాం

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం నవబుపేట్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా పాలన సందర్భంగా జాతీయ జెండాను తాసిల్దార్ జయరాం ఆవిష్కరించడం జరిగింది. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అనురాధ, మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ అరుణ్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు.మండల కేంద్రంలో మరియు పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు .

ఘనంగా విశ్వకర్మ జయంతి

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :
మందమర్రి పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో మంగళవారం విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు భీమోజు కుశకుమార్ ఆధ్వర్యంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాదం అందజేశారు. ఆలయం ఎదుట జెండాను ఆవిష్కరించి పెద్ద సంఖ్యలో కార్మిక వాడల మిదిగా నాగపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు ఆకునూరి లక్ష్మి నారాయణ, పూసాల శ్రీనివాస్, కస్తూరి నరసింహాచారి, కట్కోజ్వల వేణు, ముత్తోజు రాజు, నూతి తిరుపతి, సిరికొండ డింగరచారి, వలబోజు రాజవీరు కాగితాల చంద్రమౌళి, వలబొజు బ్రహ్మచారి, గొల్లపల్లి బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

విశ్వ గురువు ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి నియోజకవర్గం వ్యాప్తంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని బీజేవైఎం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు 15 రోజుల పాటు జన్మదిన వారోత్సవాలు నిర్వహించారు. అందులో భాగంగా స్వచ్ఛత అభియాన్ రక్తదాన శిబిరాలు హెల్త్ క్యాంపులు నిర్వహణ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ డ్రైవ్ నిర్వహణ ఫోటో ఎగ్జిబిషన్లు కళాశాల పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నరేంద్ర మోడీ సేవ భావం గురించి మేధావులతో సదస్సులు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె అన్నారు. విశ్వ గురువుగా భారత్ ను నిలపడం కోసం గత పది సంవత్సరాలుగా అహర్నిశలు కష్టపడుతున్న ఏకైక వ్యక్తి నరేంద్ర మోడీ అని ఆమె అన్నారు. నరేంద్ర మోడీ కి దేశ ప్రజల ఆశీస్సులు ఎప్పటికీ ఉంటాయని ఆమె తెలిపారు అవినీతి రహిత భారత్ కోసం దేశం కోసం ధర్మం కోసం ఇలాగే ఎప్పుడూ ఆరోగ్యవంతులుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, రవీందర్రావు, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు, నాయకులు భరత్, కాసర్ల శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రవీందర్, వెంకటరెడ్డి, రఘు, రజినీకాంత్, గోవర్ధన్, ఆకుల భరత్ తో పాటు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతి వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఆవరణలో మంగళవారం విశ్వకర్మ జయంతి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిపారు. శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రమేష్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ విరాట్ విశ్వకర్మ చేసిన సేవలను కొనియాడారు. ఎస్పీ సింధు శర్మ, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియా, ఇన్చార్జ్ బీసీ అభివృద్ధి అధికారి చందర్, వసతి గృహాల సంక్షేమ అధికారులు చక్రధర్, నరేష్, సునీత, పవన్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన మున్సిపల్ చైర్పర్సన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలాదారులు మొహమ్మద్ అలీ షబ్బీర్ సూచన మేరకు, తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి. కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఎగురవేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వీరుల కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, మరియు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హి సేవ బాధ్యత- గజర్ల దేవేందర్..

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :
మందమర్రి స్వచ్ఛత హి సేవ కింద విప్లవంలా కార్యక్రమాలు నిర్వహించాలని ఏరియా జిఎం గజర్ల దేవేందర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని జిఎం దేవేందర్ మంగళవారం జిఎం కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో సింగరేణి వ్యాప్తంగా స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే పరిశుభ్రం చేయవలసిన పరిసరాలను ఎంపిక చేసే కార్యక్రమం నేడు ప్రారంభించుకున్నట్లు తెలిపారు. అన్ని గనులు, డిపార్ట్మెంట్ల నందు స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించాలని, కార్యాలయాలు, గనుల నందు, చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రపరచడం, సుందరికరించడం చేయాలని అన్నారు. గనుల నందు ఉండే స్క్రాప్ ను సంపదగా మార్చడం, కార్యాలయాల్లో ఉండే పెండింగ్ ఫైల్స్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని, రికార్డ్స్ గదులను శుభ్ర పరచుకొని రికార్డులను క్రమ సంఖ్యలో పొందుపరచుకోవాలని ఎప్పటికప్పుడు కార్యక్రమాల నివేదికను సింగరేణి ప్రధాన కార్యాలయానికి పంపడం జరుగుతోందని అన్నారు. అనంతరం జిఎం కార్యాలయ అధికారులు, ఉద్యోగులచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చూపించారు. ఈ కార్యక్రమములో ఏ.ఎస్.ఓ రవీందర్, ఏఐటీయూసీ మందమర్రి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సి.ఎం.ఓ.ఏ.ఐ జాయింట్ సెక్రటరీ రవి, వై.వెంకటరమణ ఈ అండ్ ఎం డి వై జి.ఎం, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఎన్విరాన్మెంటల్ అధికారి ప్రభాకర్, డి.వై పి.ఎం ఆసిఫ్, జి.ఎం కార్యాలయ హెచ్ ఓ డీలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వెంకటేశ్వర్లు

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత సెప్టెంబర్ 17కు కొత్త ప్రాధాన్యత ఏర్పడిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నిజాం సంస్థానం భారత యూనియన్ లో వీలైనమై నిరంకుశ పాలన నుంచి ప్రజలకు విముక్తి లభించినందున విమోచన దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ బానిస సంఖ్యలు తెంచిన చారిత్రక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న ఆవిష్కృతమైందన్న చరిత్ర విషయాన్ని గుర్తుచేసుకున్నారు. అనంతరం స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా కార్యాలయ సిబ్బంది, ఆర్పీలు, పట్టణ వాసులతో ప్రతిజ్ఞ చేపించి గోడ పత్రలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిట్ ఇంజనీర్ ఏం. సుమతి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ.అచ్యుత్, సానిటరి ఇన్స్పెక్టర్ వి.శ్యామసుందర్, సీనియర్ అసిస్టెంట్లు డి.లక్ష్మీ రాజ్యం, బి.శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ ఎంఏ. సమీర్, జూనియర్ అసిస్టెంట్లు షేక్ జహీర్, విమల రాణి, నాగుల రాజ్ కుమార్, ఈ. వసంత్, బి. ప్రదీప్, పుణం చందర్ వార్డు ఆఫీసర్లు బిక్షపతి, రాజన్న, దుర్గాప్రసాద్, దుర్గం శ్రీనివాస్, స్వప్న, అంజలి, ఇంజనీర్ గోపికృష్ణ, సిస్టం మేనేజర్ ఏ. శిరీష్, డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి.శ్యాంబాబు, సిస్టమ్ అసిస్టెంట్ వి. ప్రభాకర్ రెడ్డి, ఎమ్.ఐ.ఎస్. ఆపరేటర్ ఇ.కుమార్, మెప్మా ఇన్చార్జి టౌన్ మిషన్ కోఆర్డినేటర్ కొణతాల ఏ.రఘురాం, మెప్మా 24 వార్డుల రిసోర్స్ పర్సన్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు వజీర్ సుల్తాన్, సొత్తుకు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం రామారెడ్డి మండల కేంద్రంలో ఎల్లారెడ్డి భారత రాష్ట్ర సమితి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశాల మేరకు రామారెడ్డి మండల బస్టాండు ఆవరణలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు రవీందర్ గౌడ్, రామారెడ్డి మండల రైతు బంధు మండల అధ్యక్షులు నారాయణరెడ్డి, రామారెడ్డి మండల ఎంపీటీసీలు రాజేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు నర్సిరెడ్డి, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు రెడ్డి మల్లేష్ వివిధ గ్రామాల సర్పంచులు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. అనంతరం తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు రెడ్డి మల్లేష్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గం సురేందర్ ఆధ్వర్యంలో అభివృద్ధి జరిగిందని ఇప్పుడు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని రైతులకు రెండు లక్షల రుణమాఫీ అని చెప్పినా కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు రైతులకు రుణమాఫీ చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బుచ్చిరెడ్డి భారత రాష్ట్ర సమితి నాయకులు పడగల శ్రీనివాస్, కాసర్ల రాజేందర్, పోతులూరి ప్రసాద్, అటికల పెద్ద మల్లేష్, సీనియర్ నాయకులు జంగం లింగం, కే. నరేష్ రెడ్డి, బీరయ్య, సుమన్ నాయకులు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా పాలన దినోత్సవంలో పాల్గొన్న పటేల్ రమేష్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజా పాలన దినోత్సవంలో తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని నివాళులు అర్పించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన దినోత్సవ వేడుకకు వచ్చిన ప్రజా ప్రతినిధులకు ఇతర ప్రముఖులకు జిల్లా ప్రజలకు తెలంగాణ సాయుధ పోరాట వీరులకు సభ్యులకు ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ సంస్థానం రాజరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి మారిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్, ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిఎఫ్ఓ నికిత, మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియతో పాటు టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాక రవి ప్రసాద్ గంగపుత్ర పాల్గొన్నారు. టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డికి టీపీసీసీ ఫిషర్మెన్ ప్రధాన కార్యదర్శి పాక రవిప్రసాద్ గంగపుత్ర శాలువా కప్పి సన్మానించారు.

గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సామరస్య పూర్వకంగా నిర్వహించుకోవాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సామరస్య పూర్వకంగా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ అన్నారు. మంగళవారం రోజున అడ్లూర్ ఎల్లారెడ్డి (టెక్రియాల్ సమీపంలోని) చెరువులో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ నిమజ్జనం క్రమపద్ధతిలో, సమన్వయంతో సామరస్య పూర్వకంగా నిర్వహించుకోవాలని అన్నారు. నీటి ప్రవాహంలో ఎవరిని అనుమతించకూడదని, క్రేన్ లో సహాయంతో విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రాత్రి వేళల్లో లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలని, పోలీసు బందోబస్తు నిర్వహించాలని అన్నారు. గజ ఈతగాళ్లను అప్రమత్తంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ హిందూ ప్రియ, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఇతర మున్సిపల్, పోలీసు, ఫైర్,మత్స్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర రెడ్డికి స్వాగతం పలికిన గజర్ల దేవేందర్

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :
మందమర్రి ఏరియాలోని కే.కే ఓ.సి.పి గనిని డైరెక్టర్ ప్లానింగ్ మరియు ప్రాజెక్ట్స్ జి.వెంకటేశ్వర రెడ్డి మంగళవారం సందర్శించారు. కే.కే ఓ.సి.పి కార్యాలయానికి వచ్చిన డైరెక్టర్ వెంకటేశ్వర రెడ్డికి ముందుగా ఏరియా జిఎం జి.దేవందర్ పుష్ప గృచ్యం అందించి స్వాగతం పలికారు. ఏరియాలో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను తెలుసుకోవడం తోపాటుగా ఉపరితల గనిని పని స్థలాలను, రక్షణకు సంబంధించి క్షుణ్ణంగా పరిశీలించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలపై అధికారులు సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధిస్తూ ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, గని మేనేజర్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ పోస్టర్ ఆవిష్కరణ

దరఖాస్తులకు నెలాఖరు గడువు మండల విద్యాధికారి బన్నాజి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
తెలంగాణ ఓపెన్ స్కూల్ పోస్టర్ ను మండల విద్యాధికారి బన్నాజీ సోమవారం వేములవాడ ఎమ్మార్వీ భవన్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదేని సమస్యతో మధ్యంతరంగా పదవ తరగతి ఇంటర్ ఆగిపోయిన వారికి ఓపెన్ స్కూల్లో మళ్లీ చదువుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు వివరించారు వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి ఈ టెక్నో స్కూల్లో ఓపెన్ స్కూల్ కేంద్రం ఉందని అందులో ప్రభుత్వ నిర్ణీత ఫీజుతో ఓపెన్ టెన్త్, ఇంటర్ లో ప్రవేశాలు జరుగుతున్నాయని వివరించారు పదో తరగతిలో చేరేందుకు అభ్యర్థులు తాము గతంలో చదివిన తరగతి టిసి లేదా రికార్డు షీట్ తో ప్రవేశం పొందవచ్చని అవి లేని పక్షంలో తహసిల్దార్ కార్యాలయం నుండి పుట్టిన తేదీ కుల ధ్రువీకరణ పత్రాలను పొంది నేరుగా ప్రవేశాలు తీసుకోవచ్చన్నారు. ఇంటర్ ప్రవేశాలు తీసుకునేందుకు పదవ తరగతి పాస్ అయిన మార్కుల మెమోతో పాటు తహసిల్దార్ కార్యాలయం నుండి తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రంతో ఆధార్ కార్డు జత చేసి ఓపెన్ స్కూల్ కేంద్రంలో ప్రవేశం తీసుకోవచ్చని తెలిపారు. ఓపెన్ స్కూల్ ఏఐ కో ఆర్డినేటర్ మహేష్ మాట్లాడుతూ ఆగిన చదువుకు కొనసాగింపుకు ఇదొక చక్కని అవకాశం అని టెన్త్ ఇంటర్ ప్రవేశాల పూర్తి సమాచారం కోసం 9248020207 నంబర్ లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి నగేష్ ఎంఈఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన శోభాయాత్రకు తరలివచ్చిన ప్రజలకి అన్నదానం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి పట్టణ ప్రజలకు మరియు జిల్లా ప్రజలకు కామారెడ్డి నియోజకవర్గం ప్రజలకు శోభాయాత్రకి విచ్చేసిన ప్రజలందరికి గత 2003 నుండి ఈరోజు 2024 సుమారుగా 21 సంవత్సరాల నుండి ప్రియతమ నాయకులు తెలంగాణ ముద్దుబిడ్డ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రభుత్వ ముఖ్య సలహా దారులు షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారా గత 21 సంవత్సరాలు నుండి అన్నదాన మరియు నీటి సరఫరా చేయుచున్నందుకు ప్రజల తరఫున మరియు కార్యకర్తల తరఫున మన ముద్దుబిడ్డ షబ్బీర్ అలీ కుటుంబ సభ్యులకు ఆ దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదిస్తూ సుఖసంతోషాలు అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని ఆ దేవుని వినాయకుని ప్రార్థిస్తూ ఆశీర్వదించాలని ప్రజల తరఫున కోరుచున్నాము.

భూంపల్లిలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం భూంపల్లి లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ వద్ద స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని 200 మొక్కలను నాటారు ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు ప్రజాపాలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి వచ్చినప్పటి నుండి భూంపల్లి గ్రామం అభివృద్ధి పరంగా ముందుకు సాగుతుందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు గ్రామస్తులు స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డిని గ్రామస్తులు మరియు ఉన్నతాధికారులు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది భూంపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.